www.prajamantalu.com
Praja mantalu, Jagtial

ప్రజా మంత్రాలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 01 వెల - రూ. 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

నిరుద్యోగులను నిరాశపర్చిన మెగా డిఎస్సీ

4 లక్షల మందికి 11,062 పోస్టుల నియామకమా

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్



6లో..

01.03.2024 శుక్రవారం

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri



ధరణి ధరఖాస్తులకు మోక్షం..!

మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,ఫిబ్రవరి 29 (ప్రజా మంటలు): తెలంగాణలో ధరణి పోర్టల్ లో సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం గురువారం మార్గదర్శాలు జారీ చేసింది. ఈ మేరకు తహశీల్దార్, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, సీసీఎల్ఏ అధికారులను బదలాయించింది. అయితే ఏ స్థాయి వారికి ఎలాంటి మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి ఒకటి నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే 24వ తారీఖున ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన రివ్యూలో ధరణి అప్లికేషన్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించింది. మండలాల్లోనే అధికారులు దరఖాస్తులను పరిష్కరించనున్నారు. ధరణి పోర్టల్ లో సవరింపు కోసం 2,45,037 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. పట్టాదారు పాస్ పుస్తకాల్లో డేటా కరెక్షన్ కోసం లక్షకు పైగా అప్లికేషన్లు ఉన్నాయి. 17 రకాల మాడ్యూల్స్ సవరణకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య 2.45 లక్షలుగా ఉంది. రికార్డుల అప్ డేషన్ పేరుతో నిషేధిత జాబితా పార్ట్ -బీలో 13 లక్షల ఎకరాలు ఉన్నాయి. కారణాలు లేకుండా నిషేధిత జాబితాలో 5.07 లక్షల ఎకరాలు ఉన్నట్లు తెలుస్తోంది. వీటిని పరిష్కరించేందుకు సిద్ధమతున్నారు. భూ రికార్డుల నిర్వహణకు గత ప్రభుత్వం ఈ ధరణి పోర్టల్ ను తీసుకొచ్చింది. ఈ పోర్టల్ నిర్వహణ సర్వ అధికారాలను కూడా కట్టబెట్టింది. దీని ఫలితంగా చాలా దరఖాస్తులు పెండింగ్ లోనే ఉండిపోయాయి. దీని ద్వారా చాలా మంది భూహక్కుదారులు, తీవ్రంగా ఇబ్బంది పడాల్సి వచ్చింది. అయితే ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ప్రధానంగా ప్రస్తావించింది. తాము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ ను రద్దు చేసి భూ మాతగా మారుస్తామని ప్రకటించింది.

మిగతా 5లో..

తెలంగాణలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్

11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు

ప్రకనను విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి

మార్చి 4 నుంచి ఎప్రిల్ 2 వరకు దరఖాస్తుల స్వీకరణ

మే నెలలో డీఎస్సీ రాత పరీక్షలను కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించే అవకాశం



హైదరాబాద్,ఫిబ్రవరి29 (ప్రజా మంటలు): నిరుద్యోగులకు తీపి కబురు అందింది. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న వారికి తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. డీఎస్సీ నోటిఫికేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో విడుదల చేశారు. 11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో స్కూల్ అసిస్టెంట్ 2,629, భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీలు 796 పోస్టులు ఉన్నాయి. గతంలో అప్లై చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వాళ్లు మాత్రం రూ.1000 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మార్చి 4వ తేదీ నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు అన్ లైన్ లో స్వీకరిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 చోట్ల ఆన్ లైన్ లో డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష తేదీలను త్వరలో ప్రభుత్వం ప్రకటించనుంది. అభ్యర్థుల వయోపరిమితిని 18 ఏళ్ల నుంచి 46గా నిర్ధారించారు. కాగా గతేడాది సెప్టెంబరు 6న 5 వేల 89 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటనను ఫిబ్రవరి 28 బుధవారం రాత్రి రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా పోస్టులను అదనంగా పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది. వీటిల్లో గత కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన 5,089 పోస్టులు కూడా ఉన్నాయి. ఈ పోస్టులకు అదనంగా 4,957 టీచర్ పోస్టులు, మరో 1, 016 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు కలిపి మొత్తం 11, 062 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీచేసింది. డీఎస్ డీఎస్సీ-2024 ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4 నుంచి ప్రారంభం కానుంది. ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థులు దరఖాస్తు ఫీజు కింద రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచిన నేపథ్యంలో 46 సంవత్సరాల వయసు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే పరీక్షల తేదీలను ప్రభుత్వం ఇంకా వెల్లడించలేదు. త్వరలోనే తెలియజేస్తామని ప్రకటించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. గతేడాది సెప్టెంబరు 6న 5,089 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటన రద్దుకు ప్రభుత్వం ఫిబ్రవరి 28న రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. పాతపోస్టులకు కొత్తగా ఖాళీలను జతచేస్తూ తాజాగా కొత్త నోటిఫికేషన్ ను విడుదల చేసింది. అయితే పాత దరఖాస్తులు చెల్లుబాటులో ఉంటా యని.. కొత్త డీఎస్సీకి వాటిని పరిగణనలోనికి తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇప్పటిచే ప్రకటించారు. అంటే పాత అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు.

మిగతా5లో..

బిఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

బిజెపిలో చేరిన నాగర్‌కర్నూల్ ఎంపి రాములు

కండువా కప్పి ఆహ్వానించిన బిజెపి నేతలు

తెలంగాణలో బిఆర్ఎస్ పని అయిపోయిందన్న లక్ష్మణ్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 29 (ప్రజా మంటలు): తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీని వీడిన నాగర్‌కర్నూలు ఎంపీ రాములు బీజేపీలో చేరారు. గురువారం ఢిల్లీ పెద్దల సమక్షంలో కాషాయం కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్, బీజేపీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ చుగ్,

మిగతా 5లో..

నిధుల సమస్యలపై ఫైనాన్స్ కమిషన్‌కు వెళ్లాలి

ప్రత్యేక దేశం అంటూ విభజన చేస్తారా

ఎంపి సురేశ్ తీరుపై మండిపడ్డ నిర్మలాసీతారామన్



బెంగళూరు, ఫిబ్రవరి 29 (ప్రజామంటలు): దేశ విభజన వ్యాఖ్యలు చేసిన కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ ఎంపీ డీకే సురేశ్‌పై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మండపడ్డారు. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీతారామన్ నిధుల కేటాయింపు పై వివరణ ఇచ్చారు. బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఇదే కొనసాగితే.. దక్షిణా ది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలనే డిమాండ్ పెరు గుతుందని ఇటీవల సురేశ్ వ్యాఖ్యా నించడం దుమా రానికి దారి తీసింది. దీనిపై నిర్మలమ్మ స్పందిస్తూ.. నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్‌కు

మిగతా 5లో..

పదవులకు రాజీనామా చేసి బరిలోకి దిగుదాం



హైదరాబాద్, ఫిబ్రవరి 29 (ప్రజా మంటలు): దమ్ముంటే రండి..మల్కాజిగిరిలో తేల్చుకుందాం.. అంటూ సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్ విసిరారు. తెలంగాణలో ఒక్క ఎంపీ సీటు అయినా గెలిచి చూపించాలని భారాసకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరిన నేపథ్యంలో.. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఘాటుగా స్పందించారు. మీకు ధైర్యముంటే సీఎం, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయండి.. నేను సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేసి తేల్చుకుందాం అని ప్రతి సవాల్ విసిరారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ముందు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డలకు రూ.2,500 సహా ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని హితవు పలికారు. మాది మేనేజ్‌మెంట్

మిగతా 5లో..

- కాళేశ్వరంపై నిజాలు చెప్పి గుట్టు విప్పతాం
- నీళ్లు ఇవ్వలేని దుస్థితితో సర్కార్
- డబ్బుల కోసమే బిల్డర్లకు వేధింపులు
- రేపు వారు రోడ్డెక్కడం ఖాయం
- మూడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

ఆరుగురు క్రాస్ ఓటింగ్ ఎమ్మెల్యేలపై చర్య

- అనర్హత వేటు వేసిన హిమాచల్ స్పీకర్

6లో

జెనీవా వేదికగా మరోమారు

పాక్‌కు చెంపదెబ్బ

ఘాటుగా విమర్శలను తిప్పికొట్టిన భారత్

6లో

మెట్రో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టండి

6లో

భారత్ ఎర్త్ మూవర్స్‌కు భట్టి ఆఫర్


ఇద్దరు పిల్లల నిబంధన సబబే

ప్రభుత్వ నియామకాల్లో సుప్రీం కీలక తీర్పు



3లో

ప్రజా నాడి



2లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం

బిఆర్ఎస్ ఒక్క ఎంపి సీటు గెలవకుండా చేస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 29 (ప్రజా మంటలు): మూడు నెలల్లో 25 వేల ఉద్యోగాలు, మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ వేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం, పేపర్ లీకేజీలు లేని పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వైఖరిని ప్రజలు అసహ్యించు కుంటున్నారని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటును గెలవనీయబోమని

మిగతా 5లో..

బస్తీవాసుల సమస్యల పరిష్కారానికి

కృషి చేస్తా

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 29 (ప్రజా మంటలు): బస్తీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని

మిగతా 5లో..

ఏ ముఖం పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం వెళ్తున్నారు?

- కుంగిన పిల్లర్లు చూడడానికా?!
- చేసిన తప్పులకు క్షమాపణలు కోరడానికా?!
- పొరక పెట్టి రాష్ట్ర ఖజానాను పూర్తిగా ఊడ్చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి ధ్వజం



హైదరబాద్ ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
ఏ ముఖం పెట్టుకుని బి ఆర్ ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ప్రశ్నించారు. మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ గా డాక్టర్ జి చిన్నారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లే నైతిక హక్కు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులకు లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు ఎందుకు వెళ్తున్నారో బీ ఆర్ ఎస్ నాయకులు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పగుళ్లు చూడడానికా..? కుంగిన పిల్లర్లు చూడడానికా..? ధ్వంసమైన ప్రాజెక్టును చూడడానికా..? లేదా చేసిన తప్పులకు క్షమాపణ కొరడానికా..? ఏ విషయం బి.ఆర్.ఎస్ నాయకులు తేల్చి చెప్పాలని చిన్నారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను పొరక పెట్టి పూర్తిగా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఊడ్చిపేసిందని చిన్నారెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం సమయంలో రూ 70,000 కోట్ల అప్పులు ఉండగా.. బి ఆర్ ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ అప్పులు పదింతలు పెరిగాయని, ప్రస్తుతం ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పుల పాలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని చిన్నారెడ్డి ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనుల పెండింగ్ బిల్స్ పూర్తి చేయాలంటే 40 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని, ఈ పాపం బీ ఆర్ ఎస్ ప్రభుత్వానీదే అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం అవినీతిమయమేనని, నీటి పారుదల ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ, దళిత బంధు వంటి ప్రతి కార్యక్రమంలో అవినీతి రాజ్యం ఏలిందని చిన్నారెడ్డి ఆరోపించారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వడం, ఉపాధి అవకాశాలు కల్పించడం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చిన్నారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం 75 రోజుల్లోనే 30,000 పైచిలుకు ఉద్యోగాల నియామకాలను పూర్తి చేసిందని, అతి త్వరలోనే మిగతా ఉద్యోగాలను భర్తీ చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు వివిధ అంశాలపై నైపుణ్య శిక్షణను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఉన్న నమ్మకంతో ప్రజావాణి అదనపు బాధ్యతలు అప్పగించారని చిన్నారెడ్డి తెలిపారు. ప్రణాళిక శాఖ ద్వారా వేదాంశలపై వివిధ అంశాలపై ప్రణాళికలు రూపొందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చే పాలెం ట్రైన్ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి జిల్లా మధ్యనే పోటీ ఉంటుందని, బీఆర్ఎస్ ఉనికి ఏమాత్రం ఉండదని చిన్నారెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగారంటీల హామీలో నాలుగో గ్యారెంటీలు అమలులోకి వచ్చాయని త్వరలోనే మిగతా రెండు గ్యారెంటీలు అమలు చేస్తామని చిన్నారెడ్డి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, డాక్టర్ వంశీచంద్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర కుమార్ యాదవ్, డాక్టర్ ఆదిత్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

కల్వకుంట్ల సుజిత్ రావు చంద్రిక దంపతులు

మల్లాపూర్ ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుంట్ల సుజిత్ రావు-చంద్రిక మల్లాపూర్ మండలం స్వగ్రామమైన మొగిలిపేట గ్రామంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం చివరి రోజున అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు-చంద్రిక కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.గ్రామ ప్రజలు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ తోనే నాయకులకు గుర్తింపు

బీజేపీ యువమోర్చా రాష్ట్ర నేత మర్రి

సికింద్రాబాద్ ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):



ప్రజలకు చేసిన సేవా, అభివృద్ధి కార్యక్రమాలే రాజకీయ నేతలకు గుర్తింపును ఇస్తాయని, నిస్వార్థంగా పనిచేసి, డివిజన్ లో ప్రజల కోసం పరితపించే నేతగా గుర్తింపుపొందిన మాజీ కార్పొరేటర్ జెవ్వాది దేవానంద్ (62) ఎంతో పేరు సంపాదించుకున్నారని రాష్ట్ర బీజేపీ యువ మోర్చా నాయకులు మర్రి పురూరవరెడ్డి అన్నారు. గురువారం తెల్లవారుజామున బన్సీలాల్ పేట డివిజన్ కార్పొరేటర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జే. దేవానంద్ గాంధీ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొందుతూ, తుదిశ్వాస విడిచారు. దేవానంద్ మరణ వార్త తెలియగానే బన్సీలాల్ పేటలోని ఆయన ఇంటికి వచ్చిన బీజేపీ యువ మోర్చా నేత మర్రి పురూరవరెడ్డి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఫ్యామిలీ మెంబర్స్ కు సానుభూతి తెలిపారు.దేవానంద్ కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2009%--%2014 వరకు ఐదేళ్ళ పాటు కార్పొరేటర్ గా పనిచేశారు.



దామెర సమ్మక్క సారలమ్మ హుండీ లెక్కింపు

ఎల్కతుర్తి ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండల%శీ% దామెర గ్రామంలో ఇటీవల 22న జరిగిన సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా వచ్చిన ఆదాయం ఉండి లెక్కింపు జరిగింది. ఆదాయము రెండు లక్షల 60 వేల 400 వందల 14 రూపాయలని సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ అధ్యక్షులు రాంసింగ్ తెలిపారు. రామ్ సింగ్ మాట్లాడుతూ.... జాతర కొరకు సహకరించిన అధికారులకు, గ్రామ ప్రజలకు, మీడియా బృందానికి, పోలీస్ శాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉండి లెక్కింపులో స్థానిక సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు గొర్రె ఆదం రజిని వెంకన్న, వైస్ చైర్మన్ గొర్రె చుక్క కొమురయ్య చల్ల దయాకర్ రెడ్డి పండుగ వెంకటేశ్వర్లు, కోశాధికారి బిక్షపతి, సోషల్ మీడియా పాటీ భగవాన్ గౌడ్, చిర్ర సుధాకర్, అల్లెపు రవి, ఆవుల రాజు, గ్రామ సభ్యులు, సమ్మక్క సారలమ్మ కమిటీ మెంబర్లు అందరి సమక్షంలో లెక్కించడము జరిగిందని తెలిపారు.

నేర విచారణ మరింత సమర్థవంతంగా ఉండాలి

- రోడ్డు ప్రమాదాల నివారణపై మరింత దృష్టి సారించాలి..
- గంజాయి రవాణా, విక్రయాల మూలాలు, కీలక వ్యక్తులపై పటిష్ట నిఘా ఉంచాలి..

జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్



జగిత్యాల ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ సూచించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నేర విచారణ మరింత సమర్థవంతంగా, అన్ని స్థాయిలలో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ ముందుకు సాగాలని అన్నారు.పోలీసు స్టేషన్లలో నమోదయ్యే ప్రతీ కేసు వివరాలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డీఎస్పీ లు, సి.ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయధికారులతో సమన్వయం పాటిస్తూ భాదితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. బ్లాక్ స్పాట్స్(రోడ్డు ప్రమాదాల ప్రమాదాలు అధికముగా జరుగు ప్రదేశాలు) గుర్తించి పంచాయతీ రాజ్ మరియు ఆర్%డ%బి ప్రబుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణ పై దృష్టి సారించాలని అన్నారు. రాష్ట్ర, జిల్లాల సరిహద్దుల నుండి వచ్చే గంజాయి, సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి రవాణా ను పకడ్బందీగా నియంత్రించాలన్నారు. జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్ములించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తు ముందుకు సాగుతుంది అన్నారు. వివిధ జిల్లాల నుండి జిల్లాకు వచ్చే గంజాయి మూలలను,కీలక వ్యక్తులను గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో, కళాశాలలో గంజాయ ,మత్తు పధార్థాలకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుంది అన్నారు.లోక్ అదాలత్ దృష్ట్యా పోలీస్ అధికారులు రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ యొక్క సమావేశంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డీఎస్పీలు రఘు చందర్,ఉమామహేశ్వర రావు, రంగా రెడ్డి, డిసిఆర్ బి, సిసిఎస్, ఎస్ బిఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వర రావు, రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు, ఎస్.ఐ లు, డిసి ఆర్బి ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేసింది సర్పంచులే

ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి

చిగురుమామిడి ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):



ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు పదవీ విరమణ ఉండదని ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం 2019-2024 వరకు సర్పంచ్ పదవి బాధ్యతలు నిర్వహించిన సర్పంచ్ ల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ అయిదేళ్ళ కాలంలో సర్పంచులు అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ జిల్లాలో అభివృద్ధిలో మూడవ స్థానంలో నిలుపడానికి సర్పంచ్ ల కృషి మరువలేనిదని అన్నారు.ప్రజా సేవ చేయడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందని,ప్రజా సమస్యలను పరిష్కరించినప్పుడే ఆనందం కలుగుతుందని మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు తెలిపారు.ఈ అయిదేళ్ళ కాలంలో భయంకరమైన కరోనా వ్యాధి వ్యాప్తి తమను ఎంత ఇబ్బందులకు గురిచేసినా తాము ప్రజా సమస్యలపై పని చేశామని, గ్రామాల్లో ప్రజలందరు తమకు సహకారాన్ని అందించారన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలతోపాటు మండల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు అందరు సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో మధుసుదన్ మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి ప్రజా సేవ చేసిన సర్పంచ్ ల కు పెండింగులో ఉన్న అభివృద్ధి బిల్లుల విషయంలో అధైర్యపడవద్దని అన్నారు. పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ గీకుర్ రవీందర్ మాట్లాడుతూ రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ సర్పంచులు అధికారులు సమన్వయంతో పనిచేశారని అన్నారు. ఈ సందర్భంగా బదిలీపై మానకొండూర్ కు వెళ్లిన ఎంపీడీవో నరసయ్య, ఆయా గ్రామాల సర్పంచు లను సన్మానించారు మాజీ ఎంపిపి చాడ ప్రభాకర్ రెడ్డి వారి జ్ఞాపకార్థంతో వారి కుమారుడు సింగల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, మాజీ తాజా సర్పంచులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, తహశీల్దార్ ఇ నరేందర్, మానకొండూర్ ఎంపీడీవో ఎం నరసయ్య, ఎంపీవో శ్రావణ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ ఖాజా మొయినోద్దీన్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పై చిలకలగూడ ట్రాఫిక్ పోలీసుల అవెర్నెస్

సికింద్రాబాద్ ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):



చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.వో సీహెచ్. శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవెర్నెస్ కల్పించారు. సికింద్రాబాద్ ఆలుగడ్డ బావి ప్రాంతంలో సౌండ్ పొల్యూషన్ సైలెన్సర్, త్రిపుల్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, ఇతర ఉల్లంఘులపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే, జరిమానాలతో పాటు కఠిన శిక్షలుంటాయని వార్నింగ్ ఇచ్చారు. ప్రయాణీకులకు అవగాహన కల్పించేందుకు ప్లకార్డులు ప్రదర్శించారు.

ఆరుగురు క్రాస్ ఓటింగ్ ఎమ్మెల్యేలపై చర్య అనర్హత వేటు వేసిన హిమాచల్ స్పీకర్

సిమ్లా,ఫిబ్రవరి29 **(ప్రజామంటలు):**



హిమాచల్ ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడింది. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పథానియా వారిని ఎమ్మెల్యే సభ్యత్వాల నుంచి తొలగించారు. కాంగ్రెస్ తరఫున గెలిచి పార్టీ ఫిరాయింపులకు పాల్పడినం దున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. భాజపాకు అనుకూలంగా క్రాస్ ఓటింగ్కు పాల్పడిన ఈ ఎమ్మెల్యేలు తిరుగుబావుటా ఎగురవేయడంతో స్పీకర్ ఈ చర్య తీసుకున్నారు. కర్ణాటక, ఉత్తర్ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్లలో మొత్తం 15 రాజ్యసభ స్థానాలకు మంగళవారం రాజ్యసభ ఎన్నికల ఓటింగ్ జరిగిన విషయం తెలిసిందే. హిమాచల్లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్కు పాల్పడటంతో ఆ పార్టీ అభ్యర్థికి భాజపా అభ్యర్థికి సరిసమానంగా ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేయగా భాజపా అభ్యర్థిని విజయం వరించింది. ఈ క్రమంలోనే మంత్రి విక్రమాదిత్య సింగ్ రాజీనామా చేయడం హస్తం పార్టీకి తలపోటుగా మారింది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు భాజపా ప్రతినిధివర్గం గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కలిసినట్లు సమాచారం. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఆందోళనకు దిగిన 15 మంది భాజపా ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద క్రాస్ ఓటింగ్కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై తాజాగా అనర్హత వేటు విధించారు.

పోలీసు కళాబృందంచే 'ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం':ఎస్పి వివేక్

అక్కన్నపేట ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
అక్కన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని "చౌటపల్లి" గ్రామంలో 28-02-2024 న రాత్రి నిర్వహించడం జరిగింది. మూఢనమ్మకాలు, మంత్రాలు తంత్రాలు, సామాజిక రుక్మతల గురించి రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, హెల్మెట్ వినియోగం, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.
అక్కన్నపేట ఎస్ఐ వివేక్, ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.... మూఢనమ్మకాలు, బాణమతి, చేతబడి, లాంటి మంత్రాలు తంత్రాలు నమ్మవద్దు. ఈ టెక్నాలజీ ప్రపంచంలో భానుమతి వాళ్లు చేశారు వీళ్ళు చేశారు అంటే నమ్మవద్దు ఏదైనా అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రిలో చూపించుకోవాలి. చిన్నచిన్న తగాదాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లాలో చిన్న పిల్లలను ఎత్తుకుపోయే బీహార్ ఇతర రాష్ట్రాలకు చెందిన గ్యాంగులు వచ్చినాయని సోషల్ మీడియాలో పుకార్లు, షికార్లు చేస్తున్నారు, అలాంటి వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ప్రవేశించలేదు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం సంఘ విద్రోహశక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా బ్యాంకు వివరాలు ఏటీఎం కార్డు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో కూడా చెప్పవద్దు. వాట్సప్ కు మరియు ఫోన్ కు ఎలాంటి మెసేజ్ వచ్చిన ఓపెన్ చేయవద్దు స్పందించవద్దు. పోలీస్ కళా బృందం, తెలంగాణ సాంస్కృతిక సారథి టీమ్ కళాకారులతో కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల పై మరియు మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న



సంఘటనలు గురించి, ఈమధ్య జరుగుతున్న ఆత్మహత్యలు గురించి, మరియు వృద్ధులైన తల్లిదండ్రులను మంచి చూసుకోవాలి, డ్రైవింగ్ లైసెన్స్ , షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి పాటల ద్వారా, సిడిల ద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, రవీందర్, తిరుమల, జిల్లా సాంస్కృతిక సారథి బృందం సభ్యులు పాటల రూపంలో మరియు నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచినారు. మనిషి కక్షలు కారుణ్యాలతో ఏ పని చేయవద్దని ప్రశాంతంగా ఉన్నప్పుడు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఫోన్ పడిపోయినా లేదా ఎవరైనా దొంగదించినట్లయితే వెంటనే అప్రమత్తమై సీ.ఈ.ఐ.ఆర్. పోర్టల్ (సెంట్రల్ ఇక్విప్ మెంట్ ఐడెంటిటి రిజిస్టర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ ద్వారా అట్టినెంబర్ను %ఎఎఎ.ఎవఅతీ.స్వశేజ.అఅ% వెబ్సైటులోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. సీ.ఈ.ఐ.ఆర్. అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





జగిత్యాల మున్సిపల్ చేర్మెన్ గా నూతనంగా ఎన్నికైన అడువాల జ్యోతి లక్ష్మణ్ లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలి సేవా సంఘ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, కార్యదర్శి తాటిపాముల వినోద్ కుమార్, డైరెక్టర్లు ద్యావనపల్లి రాజెందర్, గుండేటి స్వరాజ్యలక్ష్మి, పద్మశాలి సంఘ నాయకులు చిలుక రాజన్న, కట్కం చంద్రశేఖర్, అడువాల శ్రీనివాస్ తదితరులు.



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చేర్మెన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



శివాలయానికి విరాళం అందించిన దాతలు

కొడిమ్యాల ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
కొడిమ్యాల మండల కేంద్రంలో పురాతన గుండ్రపు శివాలయం పున:నిర్మాణ దశలో భాగంగా కొడిమ్యాల వాస్తవ్యులైన (కీ.శే మాణిక్యం గంగదేవయ్య) పుష్పలత ల కుమారుడు ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించిన వ్యక్తి మాణిక్యం శ్రీనివాస్-అక్షయ (కుమార్తె లక్షిత) లు. ఆలయ నిర్మాణ పనులకు అక్షరాల రూ. 50,116 విరాళం ఇచ్చారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ పరమశివుని ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని ఆలయ కమిటీ, భక్తుల తరపున, గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.

మేడారం హుండీల లెక్కింపు..

అంబేద్కర్ ఫోటోతో ఉన్న 100 రూ. నకిలీ నోట్లు

వరంగల్ ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
వరంగల్ జిల్లా మేడారంలో ప్రారంభమైన హుండీల లెక్కింపులో అంబేద్కర్ ఫోటోతో ఉన్న 100 రూపాయల నకిలీ నోట్లను హుండిలలో వేసిన పలువురు భక్తులు. అంబేద్కర్ ఫోటోను కరెన్సీ పై ముద్రించాలని డిమాండ్. ఇప్పటి వరకు తెరిచిన హుండీలలో ఆరు నకిలీ నోట్లు కనిపించాయి.



కరీంనగర్ జిల్లాలో ఓ వ్యక్తిని 2 కిలోమీటర్లు మోసుకెళ్ళి

ప్రాణాలు కాపాడిన పోలీసు

కరీంనగర్ ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో కుర్ర సురేష్ అనే వ్యక్తి ఇంట్లో గొడవ పడి పొలం వద్దకి వెళ్ళి పురుగుల మందు త్రాగాడు. పొలాల వద్ద ఉన్న రైతులు గమనించి 100కి సమాచారం ఇవ్వగా బ్లూకోర్ట్ సిబ్బంది జయపాల్ అపస్మారక స్థితిలో ఉన్న సురేష్ ని తన భూజాలపై వేసుకొని పొలాల గట్ల వెంబడి 2 కిలోమీటర్ల మోసుకొని గ్రామంలోకి వెళ్ళాడు. జమ్మికుంట ఆసుపత్రి కి తరలించగా సురేష్ కి చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు.



ఇద్దరు పిల్లల నిబంధన సబబే

ప్రభుత్వ నియామకాల్లో సుప్రీం కీలక తీర్పు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి29 (ప్రజామంటలు):
ప్రభుత్వ ఉద్యోగాల కోసం రాజస్థాన్ ప్రభుత్వం విధించిన ఇద్దరు పిల్లల అర్హత ప్రమాణాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఇందులో ఎలాంటి వివక్షతగాని రాజ్యాంగాన్ని ఉల్లంఘనగాని లేదని తెలిపింది. రాజస్థాన్ వివిధ సర్వీస్ (సవరణ) రూల్స్ ప్రకారం.. 2001లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్న అభ్యర్థులను ప్రభుత్వ ఉద్యోగాలు అనర్హులు అని తేల్చింది. ఇద్దరు పిల్లల నిబంధనను సమర్థిస్తూ.. 2017లో మిలటరీ నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత మే 25, 2018న రాజస్థాన్ పోలీస్‌లో కానిస్టేబుల్ ఉద్యోగం కోసం మాజీ సైనికుడు రామ్‌జీ లాల్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉండటంతో ఆయన దరఖాస్తును తిరస్కరించారు. దీంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆయన చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం రాజస్థాన్ పోలీస్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1989లోని రూల్ 24(4) ప్రకారం.. జూన్ 1, 2002న లేదా ఆ తర్వాత ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం ఉన్న వారు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు కాదు అని తెలుపుతుంది. ఇందులో ఎలాంటి వివక్షతగాని రాజ్యాంగాన్ని ఉల్లంఘనగాని లేదని కోర్టు పేర్కొంది. ఎందుకంటే ఈ నిబంధన వెనుక ఉన్న లక్ష్యం కుటుంబ నియంత్రణను ప్రోత్సహించడం ఉందని న్యాయమూర్తులు దీపాంకర్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది.

విప్ ధిక్కరించిన కౌన్సిలర్ల పై వేటు వేయండి

రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే, జడ్పి చైర్ పర్సన్

జగిత్యాల ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
జిల్లా జెడ్పీ సీఈవో, మున్సిపల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఉన్న గౌతమ్ రెడ్డి ని జిల్లా పరిషత్ కార్యాలయం లో కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్. జగిత్యాల జిల్లా జెడ్పీ సీఈవో,మున్సిపల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఉన్న గౌతమ్ రెడ్డి ని వారి కార్యాలయం లో కలిసిన ఎమ్మెల్యే,జెడ్పీ చైర్మన్ జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక కొరకు జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు 29 మందికి పార్టీ ఆదేశం ప్రకారంగా బిఆర్ఎస్ పార్టీ సూచించిన అభ్యర్థికి ఓటు వేయాలని తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు పార్టీ విప్ జారీ చేయడం జరిగింది అని మరియు ఎన్నిక సందర్భంగా రిటర్నింగ్ అధికారి కౌన్సిలర్లు అందరికీ విప్ విషయాన్ని తెలియజేస్తూ,విప్ ధిక్కరించినచో కౌన్సిలర్ పదవి కోల్పోతారని తెలిపారనీ, విప్ ధిక్కరించిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అందరినీ తొలగించాలని మరియు అనర్హత కలిగిన కౌన్సిలర్ ల ద్వారా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ , జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మరియు కౌన్సిలర్ లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు బద్దం లతా జగన్ మోహన్ రెడ్డి, వొద్ది శ్రీలత రామ్మోహన్‌రావు, కూసరి అనిల్, బాలే లతా శంకర్, బోడ్ల జగదీష్, పిట్ట ధర్మరాజు, ఆవారి శివకేసరి బాబు, జుంబర్తి రాజ్ కుమార్, కూతురు రాజేష్, కోలగాని ప్రేమలత సత్యం, కప్పల శ్రీకాంత్, కూతురు పద్మ శేఖర్, కోరే గంగమళ్లు, క్యాథాసు నవీన్, గుర్రం రాము, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు ఓల్లెం మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కేంద్రానికి నివేదించాలని కలెక్టర్ ను కోరిన కార్మిక నేతలు

జగిత్యాల ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించేలా నివేదించాలని తెలంగాణ భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ నేతలు కలెక్టర్ ను కోరారు. మంగళవారం దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల భవన నిర్మాణ కార్మిక యూనియన్ నాయకులు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు, సంపన్నులకు కొమ్ముకాస్తోందన్నారు. దీంతో భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలు పెరిగిపోతున్నాయన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు తంబు ఇంప్రెషన్ పద్ధతిని తొలగించే యాలన్నారు. భవన నిర్మాణ రంగంలోని కార్మికులకై కేంద్ర ప్రభుత్వం కడుతున్న 1 శాతం సెస్ ను రెండు శాతానికి పెంచాలన్నారు. 60 ఏండ్లు నిండిన కార్మికులకు 6 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్రస్థాయి సలహా బోర్డుల్లో కేంద్ర కార్మిక సంఘ నేతలను నియమించాలని కోరారు. కార్మికులకు దసరా కానుకగా 3 వేలు, కార్మికుల అద్దాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కార్మికునికి 10 లక్షలు సహజ మరణానికి 5 లక్షలు పిల్లల పెండ్లిలకు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరారు. గతంలో పెండింగులో ఉన్న పెన్షన్లు, ఇతర బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేసేలా కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని కార్మిక సంఘ నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ నిర్మాణ యూనియన్ (ఏఐటియుసి) జగిత్యాల జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి రామిల్ల రాంబాబు, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి వంశీకృష్ణ, కోశాధికారి గంగారాం, ఉస్మాన్, చిన్నయ్య, ఏదుకొండలు, శ్రీనివాస్, మనితేజ, వెన్న మహేష్ తోపాటు పలువురు ఉన్నారు.



వృద్ధులకు వరం "రివర్స్ మార్టిగేజ్"

సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

జగిత్యాల ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
సీనియర్ సిటిజెన్లకు పోషణ, ఆర్థిక అవసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయ కౌన్సెలింగ్ కేంద్రంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయో వృద్ధుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007 నియమావళి 2011 మేరకు తల్లిదండ్రులను పట్టించుకోకుండా, వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి, ట్రిబ్యునల్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట ఉన్న ఆస్తిని బ్యాంకు లో "రివర్స్ మార్టిగేజ్ "చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారన్నారు. ఆ తల్లిదండ్రులు బతికున్నంత వరకు పోషణ ఖర్చులు ఈ రివర్స్ మార్టిగేజ్ ద్వారా ఆ బ్యాంకు నుంచి నెల నెలా అవసరమైన పోషణ, తదితర ఖర్చులకు సరిపడా డబ్బు అప్పుగా పొందే వీలుందని, దీనికి ఎలాంటి వడ్డీ కట్టాల్సిన అవసరం లేదని, ఆ తల్లిదండ్రుల మరణాంతరమే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజెన్లు తీసుకున్న అప్పును వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తేనే ఆ వారసుల పేరిట బ్యాంకు ఆ ఆస్తిని బదిలీ చేస్తుందని, ఆ వారసులు అప్పు చెల్లించడానికి నిరాకరిస్తే అప్పుడు ఆ బ్యాంకు వారు ఆ ఆస్తిని వేలం వేసి విక్రయించగా వచ్చిన డబ్బును అప్పు, వడ్డీ తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వారసులకు అందజేస్తారని తెలిపారు.ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయంగా పరిగణించరని, కాబట్టి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం సంబంధించిన సీనియర్ సిటిజెన్స్ కు లేదని హరి అశోక్ కుమార్ వివరించారు.జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అప్పీలెట్ ట్రిబ్యునల్ చైర్మన్ గా, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవోలు ట్రిబ్యునల్ చైర్మన్లు గా సీనియర్ సిటీజేన్స్ కేసులను సత్వరం పరిష్కరిస్తుండడం పట్ల హరి ఆశోక్ కుమార్ తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, జిల్లా కోశాధికారి వి. ప్రకాష్, కౌన్సెలింగ్ అధికారులు పి.సి. హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కొయ్యడ సత్యనారాయణ, మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ, సంయుక్త కార్యదర్శి రాజ్ గోపాల్ చారి, విట్టల్, పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది సతీష్ రాజ్, కార్యదర్శి మానాల కిషన్, కోశాధికారి సింగం గంగాధర్, ఎం.డి. ఎక్బాల్, సయ్యద్ యూసుఫ్, నారాయణ, దేవేందర్ రావు, మురళీదర్, హన్మాండ్లు వివిధ యువజన సంఘాల ప్రతినిధులు ధోనూరి భూమాచారి, కిరణ్ కుమార్, పద్మ, విజయ, టీ బీసీ మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, తదితరులు పాల్గొన్నారు.







ఇంటర్మీడియట్ ద్వితీయ సం.వార్షిక పరీక్షల్లో

97.13 శాతం విద్యార్థులు హాజరు

జగిత్యాల ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలలో భాగంగా గురువారం 97.13 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7049 మందికి గాను 6875 మంది పరీక్షలు హాజరయ్యారని, 174 మంది ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న అరవింద్ నగర్ లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఆయా సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు


పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి



బీర్పూర్ ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి డా. బోగ శ్రావణి. వెంట బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, బూట్ల మార్కండేయ, సబ్బా దేవరాజాం, మహేష్ యాదవ్, దూట నరేందర్, స్వామి, ప్రతాప్, లక్ష్మణ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిరాజ్ కుల సంఘానికి ఎం.పి. లాడ్స్ ప్రొసీడింగ్స్ అందజేత

జగిత్యాల ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
పట్టణ ముదిరాజ్ కుల సంఘానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపీ లాడ్స్ నుండి మంజూరైన ప్రొసీడింగ్ కాపీని అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, పట్టణ ఉపాధ్యక్షుడు గాదాసు రాజేందర్, బండపల్లి మల్లేశ్వరి బిజెపి నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



కుడితిలో పడ్డ ఎలుకలా బిఆర్ఎస్ !

సార్వత్రక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు రాష్ట్రాలలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతు న్నాయి. పొత్తులు పొడుస్తున్నాయి. పొత్తులు లేనిదే ముందుకు కదలలేని పరిస్థితి ఉందన్నది స్పష్టం. అయితే ఇరు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కేవలం లెఫ్ట్ పార్టీలతోనే వెళుతోంది. ఎపిలో కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే ఖరారు అయ్యాయి. బిజెపి పొత్తుల కోసం ఈ రెండు పార్టీలు ఎదురు చూస్తున్నాయి. అయితే బిజెపి చేరితే లెఫ్ట్ పార్టీలు దూరంగా ఉండనున్నాయి. దీంతో అవి అనివార్యంగా కాంగ్రెస్‌తో కలసి వెళతాయి. అలాగే కాంగ్రెస్ కూడా ఎవరో ఒకరు తోడుగా ఉండాలనే కోరుకుంటోంది. మొత్తంగా ఎపిలో వైసిపి ఒంటరి పోరుకు సిద్ధం అయ్యింది. మొత్తంగా సమయం దగ్గర పడడంతో పరిణామాలు ఎలా ఉండ బోతున్నాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా భిన్నమైన పరిస్థితి ఏర్పడింది. ఇకపోతే తెలంగాణలో కాలంమారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బిఆర్ఎస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులలో లోక్‌సభకు ఎన్నికలు జరగనుండడంతో బీఆర్ఎస్ ఇరకాటంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నెలలు గడవకముందే ఈ ఎన్నికలు రావడం, రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఈ రెండు పార్టీలను ఢీకొని నిలదొక్కుకోవడం బీఆర్ఎస్‌కు అంత సులువు కాదు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపలేని పరిస్థితి ఎదురైతే ఆ తర్వాత పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో మున్సిపాలిటీలు అన్నీ కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. టపటపా వికెట్లు రాలుతున్నాయి. బిఆర్ఎస్ పట్ల నేతల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఒక్కొక్కరే అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. లోక్‌సభ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎంఎల్ఏలలో ఎంతమంది మిగులుతారో తెలియని పరిస్థితి ఉంది. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో మోడీదే హవా అంటూ..బిఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు బిజెపి కూడా పావులు కదుపుతోంది. తెలంగాణలో ప్రతిపక్షపాత్ర పోషించాలని భారతీయ జనతా పార్టీ చూస్తోంది. దీనినుంచి బయటపడడానికి ఎన్డీఏలో చేరాలన్న ప్రతిపాదనలు బిఆర్ఎస్ ముందున్నాయని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా కేంద్రంలో అధికారం పంచుకోవాలన్న ఆలోచన కూడా వీరికి ఉంది. అందుకే ఈ మధ్య బిజెపి, బిఆర్ఎస్ పొత్తులపై విపరీతంగా వార్తలు వస్తున్నాయి. అధికారంలో ఉన్నంత వరకు మజ్లిస్ పార్టీతో దోస్తానా ఉంది. ఇప్పుడు మజ్లిస్ పార్టీ కూడా మెల్లగా కాంగ్రెస్‌కు దగ్గరవుతోంది. ప్రస్తుత పరిస్థితులలో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీని ఎదుర్కొని నిలదొక్కుకుంటూ పార్టీని బతికించుకోవడం ముఖ్యమని అందుకు ఎన్‌డిఎలో చేరడం ద్వారా ఎంపి సీట్లు గెల్చుకోవాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. అప్పుడు మళ్లీ కేంద్రంలో అధికారం లో ఉండవచ్చన్నది కూడా వాదనగా ఉంది. ఒంటరిగా పోటీ చేయడం ద్వారా..లోక్‌సభ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తే దాని ప్రభావం పార్టీ మనుగడపై పడుతుంది. అదే జరిగితే పార్టీ నుంచి వలసలను అపలేమని మరికొందరు భయపడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల గండాన్ని ఎదుర్కోవడం ఇప్పుడు బిఆర్ఎస్ ముందున్న అతి పెద్ద సవాల్‌గా చూడాలి. పార్టీ మనుగడ కోసం విధిలేని పరిస్థితులలో బిజెపితో పొత్తు గురించి ఆలోచిస్తున్నామని పార్టీ నేతలు కొందరు చెప్పుకొచ్చారు. ఇప్పటికైతే విశ్రాంతి తీసుకుంటున్న కేసీఆర్‌కు ఇప్పుడు పార్టీని నిలబెట్టుకోవడం కత్తి మీద సామే అవుతుంది. శాసనసభ సమావేశాల్లో పాల్గొనకుండా ఎంతకాలం ఉండగలరన్నది కూడా ముఖ్యమే. ఏది ఏమైనా బీఆర్ఎస్ నాయకులకు భవిష్యత్తు అగమ్య గోచరంగా కనిపిస్తున్నది. ఈ కారణంగా బీజేపీతో పొత్తు పెట్టుకుంటే... అని ఆలోచన చేస్తున్నారు. మరోవైపు సిఎం రేవంత్ సవాళ్లు విసురుతున్నారు. అవినీతి కేసులు కూడా
తరుముకుని వస్తున్నాయి. కాళేశ్వరం గుదిబండగా మారనుంది. అవినీతి చిట్టాల్లో ఒక్కో అవినీతి మెల్లగా బయటకు రాగలదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా జారుకుంటే పార్టీని కాపాడుకోవడం వల్లకాదు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లేచి నిలబడలేదని, దానిని దెబ్బతీస్తే విపక్షంలో తామే ఉంటామని బిజెపి కూడా ఆలోచిస్తోంది. బీజేపీ రాష్ట్ర నాయకులు కూడా బీఆర్ఎస్‌తో పొత్తుకు సుముఖంగా లేరు. మోడీ చరిష్మాతో పోతే కనీసం పది ఎంపి సీట్లు గెలుస్తామన్న ధీమాలో స్థానిక బిజెపి నేతలు ఉన్నారు. కాంగ్రెస్ కూడా కమ్యూనిస్టులతో కలసి పోరాడడం ఖాయంగా ఉంది. మజ్లిస్ కలసివస్తే ఆలోచిస్తామన్న ధోరణిలో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడంకోసమే జాతీయ రాజకీయాలలోకి వెళుతున్నానని ప్రకటించిన కేసీఆర్... తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించి కొంతమంది ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించారు. దీంతో తెలంగాణకు చెందిన ఆ పార్టీ నాయకులు భ్రమల్లోకి వెళ్లారు. ఇక మోడీని ఢీకొట్టేది కెసిఆర్ మాత్రమే అని ప్రచారం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. కాంగ్రెస్ సారథ్యంలో ఇండియా కూటమి ఇప్పుడు మోడీకి వ్యతిరేకంగా అవతరించింది. అందులో కూడా కెసిఆర్‌కు ఛాన్స్ లేదు. ఈ క్రమంలో బిజెపితోనే బలవంతపు సంసారం చేయాలి. అదికూడా బిజెపి ఒప్పుకుంటేనే. లేకుంటే ఒంటరి పోరు తప్పదు. ఈ పోరులో బిఆర్ఎస్ గెలవడం అంత సులభం కాకపోవచ్చు. అలాగే తెలంగాణ ప్రజల తిరస్కరణకు గురైన కేసీఆర్ ఇకపై జాతీయ రాజకీయాల గురించి ఆలోచించే అవకాశం లేకుండా చేసుకున్నారు. రేవంత్ కూడా మెల్లగా అడుగులు వేస్తూ కెసిఆర్ ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి చిట్టాలను విప్పుతున్నారు. విపరీతమైన అధికార దుర్వినియోగం జరిగిందని, అవన్నీ బట్టబయలు కానున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో కేంద్రం అండ ఉండాలని కెసిఆర్ భావిస్తున్నారు,. అయితే పొత్తులు ఎలా ఉంటాయన్నది ముమ్ముందు తేలనుంది.

పైవేట్-ప్రభుత్వ వైద్య ఖర్చులలో పెరుగుతున్న అసమానతపై కేంద్రాన్ని నిలదీసిన సుప్రీమ్ కోర్టు

మీరు స్పందించకపోతే మేము CGHS రేట్లను అమలు చేస్తాము" సుప్రీం కోర్టు

న్యుడిల్లీ ఫిబ్రవరి 29 (ప్రజామంటలు):
ప్రైవేట్-ప్రభుత్వ వైద్య ఖర్చులలో పెరుగుతున్న అసమానతపై %ాజ% కేంద్రాన్ని నిలదీసింది, "చట్టం లేదా మేము CGHS రేట్లను అమలు చేస్తాము" అని చెప్పింది
సారాంశం
పౌరుల ఆరోగ్య సంరక్షణ ప్రాథమిక హక్కుగా పేర్కొంటూ ప్రభుత్వ మరియు ప్రైవేట్ సౌకర్యాల మధ్య వైద్య ఖర్చులలో పూర్తి వ్యత్యాసం ఉందని సుప్రీంకోర్టు భారత ప్రభుత్వాన్ని విమర్శించింది. రాష్ట్రాలతో సంప్రదించి చికిత్సలకు ప్రామాణిక రేట్లను ఏర్పాటు చేసే 14 ఏళ్ల నిబంధనలను అమలు చేయాలని కోర్టు కేంద్రాన్ని కోరింది. స్పష్టత రాకుంటే, CGHS ర్దేశించిన ప్రామాణిక రేట్లను అమలు చేయాలన్న పిటిషనర్ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటామని కోర్టు హెచ్చరించింది.
ప్రభుత్వ, ప్రైవేట్ సౌకర్యాల మధ్య వైద్య ఖర్చుల్లో అసమానతలు పెరుగుతుండడంపై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడింది.
భారతదేశంలోని పౌరులకు ఆరోగ్య సంరక్షణ ప్రాథమిక హక్కు ఉందని, ఈ విషయానికి వస్తే, కేంద్రం తన బాధ్యత నుండి తప్పించుకోదని ఎస్సీ పేర్కొంది, TOIబుధవారం నివేదించింది.
ఉదాహరణకు, ప్రభుత్వ ఆసుపత్రిలో కంటిశుక్లం శస్త్రచికిత్సకు రూ. 10,000 వరకు ఖర్చవుతుంది, అదే ప్రైవేట్ సదుపాయంలో రూ. 30,000-1,40,000 మధ్య ఉంటుంది.
ఈ ప్రత్యేక అసమానతకు SC బలమైన మినహాయింపును తీసుకుంది. మెట్రోలు, నగరాలు మరియు పట్టణాల్లోని వ్యాధుల చికిత్స మరియు విధానాల కోసం రాష్ట్రాలతో సంప్రదించి ప్రామాణిక రేటు నోటిఫికేషన్‌ను తప్పనిసరి చేసే 14 ఏళ్ల క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ (కేంద్ర ప్రభుత్వం) నిబంధనలను అమలు చేయాలని కోరుతూ కేంద్రంపై దృష్టి పెట్టింది.
పలుమార్లు రాష్ట్రాలకు లేఖలు రాసినా స్పందన లేదని పేర్కొంటూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపింది.
ఒక నెలలోపు ప్రామాణిక రేటు నోటిఫికేషన్‌ను నిర్ధారించడానికి తన రాష్ట్ర సహచరుల సమావేశాన్ని పిలవాలని SC కేంద్ర ఆరోగ్య కార్యదర్శిని కోరింది,
"ఒక పరిష్కారాన్ని కనుగొనడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైతే, CGHS సూచించిన ప్రామాణిక రేట్లను అమలు చేయాలంటూ పిటిషనర్ చేసిన విజ్ఞప్తిని మేము పరిశీలిస్తాము" అని SC హెచ్చరించింది.
కేసు వివరాలు:
'వెటరన్స్ ఫోరమ్ ఫర్ పారదర్శకత ఇన్ పబ్లిక్ లైఫ్,' అనే NGO, న్యాయవాది దానిష్ జుబేర్ ఖాన్ ప్రాతినిధ్యం వహిస్తుంది, క్లినికల్‌లోని రూల్ 9 ప్రకారం రోగులకు వర్తించే ఫీజు రేట్లను నిర్ణయించడానికి కేంద్రాన్ని ఆదేశించాలని కోర్టును కోరుతూ న్యాయవాది దానిష్ జుబేర్ ఖాన్ పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (PIL) దాఖలు చేసింది. ఎస్టాబ్లిష్‌మెంట్ (కేంద్ర ప్రభుత్వం) రూల్స్, 2012.
నిబంధనల ప్రకారం, అన్ని ఆసుపత్రులు మరియు క్లినికల్ సంస్థలు తమ రిజిస్ట్రేషన్‌ను యథాతథంగా ఉంచడానికి, "అందించే ప్రతి రకమైన సేవలకు వసూలు చేసే రేట్లను మరియు రోగుల ప్రయోజనాల కోసం అందుబాటులో ఉన్న సౌకర్యాలను స్థానిక భాషలో మరియు ఆంగ్ల భాషలో స్పష్టంగా ప్రదర్శించాలిబీ మరియు ఛార్జీల రేట్లు. రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి కేంద్రం ఎప్పటికప్పుడు నిర్ణయించే మరియు జారీ చేసే రేట్ల పరిధిలోని ప్రతి రకమైన విధానాలు మరియు సేవలకు."
కోవిడ్-19 మహమ్మారి సమయంలో రోగులకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రామాణిక చికిత్స రేట్లను అమలు చేసిందని పిటిషనర్ న్యాయమూర్తులు బిఆర్ గవాయ్ మరియు సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనానికి తెలియజేశారు.
వివిధ చికిత్సల కోసం రేట్ల శ్రేణిని రూపొందించడంలో రాష్ట్రాలు సహకరించని సందర్భాల్లో, వివిధ వైద్య విధానాలకు రుసుములను ఏకపక్షంగా ప్రకటించడానికి కేంద్ర చట్టాల ప్రకారం కేంద్రం తన అధికారాన్ని ఉపయోగించవచ్చని పిటిషనర్ సూచించారు.





8.4 శాతానికి పెరిగిన

భారత జిడిపి వృద్ధి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి29(ప్రజామంటలు):
డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించిన జీడీపీ డేటాను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో భారత జిడిపి వృద్ధి 8.4 శాతానికి పెరిగింది. 2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి సంబంధించి గణాంకాల మంత్రిత్వ శాఖ ఈ డేటాను విడుదల చేసింది. అంతకుముందు సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.6 శాతంగా ఉంది. డిసెంబరు త్రైమాసికంలో భారతదేశ జిడిపి వృద్ధి తక్కువగా ఉండవచ్చని ఇప్పటికే అంచనా ఉంది. కానీ ఇప్పుడు ఈ సంఖ్య ఊహించిన దాని కంటే మెరుగ్గా ఉంది. 2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7 శాతంగా ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ గతంలో అంచనా వేసింది. కానీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తన నివేదికలో అంచనా వేసిన వృద్ధి తక్కువగా ఉంది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం.. డిసెంబర్ 2024 త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 6.7-6.9 శాతం మధ్య ఉండవచ్చు. అయితే రేటింగ్ ఏజెన్సీ %×జ=ూ% డిసెంబర్ 2024 త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 6 శాతం మాత్రమే ఉంటుందని అంచనా వేసింది. ఏది తక్కువ.డిసెంబర్ 2024 త్రైమాసికంలో వ్యవసాయ రంగం వృద్ధి 0.8 శాతం క్షీణించింది. సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో దాని వృద్ధి 1.6 శాతంగా ఉంది.మైనింగ్ రంగం వృద్ధి డిసెంబర్ 2024 త్రైమాసికంలో 7.5 శాతంగా ఉంది. ఇది అంతకు ముందు త్రైమాసికంలో 11.1 శాతంగా ఉంది. డిసెంబర్ 2024 త్రైమాసికంలో విద్యుత్, ఇతర యుటిలిటీల వృద్ధి 9 శాతంగా ఉంది. దేశంలోని అత్యంత ముఖ్యమైన 8 రంగాల వృద్ధి జనవరిలో 3.6 శాతానికి క్షీణించింది. ఇది గత 15 నెలల కనిష్ట స్థాయి. అంతకుముందు డిసెంబర్ 2023లో ప్రధాన రంగాల వృద్ధి 4.9 శాతం. ఫిబ్రవరి 29 గురువారం విడుదల చేసిన డేటాలో వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ సమాచారాన్ని ఇచ్చింది.


తిరుమలలో భక్తుల రద్దీ..

తిరుపతి,ఫిబ్రవరి29 (ప్రజామంటలు):
తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. సర్వదర్శన మార్గాన స్వామి వారిని దర్శించుకునే భక్తులకు బుధవారం ఉదయం 8 గంటల సమయానికి కనీసం 12 గంటల సమయం పడుతోంది. మంగళవారం శ్రీవారిని 63,421 మంది దర్శించుకున్నారు. వారిలో కనీసం 19,644 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. వివిధ రూపాలలో స్వామి వారి హుండీ ఆదాయం కనీసం రూ.4.84 కోట్లుగా ఉంది. స్వామి దర్శనం కోసం 11 కంపార్టుమెంట్లో భక్తులు వేచి ఉన్నారు. తిరుమలకు మరోసారి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. స్వామివారి హుండీకి ఆదివారం ఒక్కరోజే కానుల వర్షం కురిసింది. ఒక్క ఆదివారం నాడే శ్రీవారి హుండీ ఆదాయం రూ.5కోట్ల మార్కును చేరుకుంది. శ్రీవారి హుండీకి ఆదివారం రూ.5.09 కోట్లు ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వివరించింది. కాగా టీటీడీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు తిరుమల ఎంప్లాయీస్ క్యాంటీన్‌లో అల్పాహారం, భోజనం అందించడానికి టీటీడీ చైర్మన్ నిర్ణయం తీసుకున్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఇక మీదట రాయితీ ధరతో వీరికి కూడా టిఫిన్, భోజనం, టీ, కాఫీ అందిస్తారు.

కొత్తగా 90లక్షల మందికి పీఎం కిసాన్ లబ్ధి

రూ.3 లక్షల కోట్లు పంపిణీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29 **(ప్రజామంటలు):** పీఎం కిసాన్ పథకానికి సంబంధించి కేంద్రం కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ పథకంలోకి కొత్తగా 90 లక్షల మంది లబ్ధి పొందినట్లు కేంద్రం వెల్లడించింది.
ఇప్పటివరకు రూ.3 లక్షల కోట్లు పంపిణీ చేసినట్లు పేర్కొంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలోకి 90 లక్షల మంది కొత్త లబ్ధిదారులు చేరినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా గత మూడున్నర నెలల్లో ఈ లబ్ధిదారులు కొత్తగా పథకంలో భాగమైనట్లు తెలిపింది. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో గతేడాది నవంబర్ 15న వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్రకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 2.60 లక్షల గ్రామ పంచాయతీల పరిధిలో 90 లక్షల మంది కొత్త లబ్ధిదారులు చేరినట్లు కేంద్రం తెలిపింది. 2019 ఫిబ్రవరి 2న కేంద్ర ప్రభుత్వం పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఏటా రూ.6వేలు చొప్పున మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. 16వ విడత నిధులను ప్రధాని మోడీ ఇటీవల విడుదల చేశారు. 11 కోట్ల మంది ఖాతాల్లో ఈ నగదు జమైంది. పథకం ప్రారంభం అయినప్పటినుంచి ఇప్పటివరకు రూ.3 లక్షల కోట్ల నగదు పంపిణీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఇకపోతే ఈ కిసాన్ మిత్ర ఇప్పుడు ఇంగ్లీష్, హిందీ, ఒడియా, తమిళం, బంగ్లా, మలయాళం, గుజరాతీ, పంజాబీ, తెలుగు, మరాఠీ వంటి 10 భాషల్లో అందుబాటులో ఉంది.



వైభవంగా శ్రీకళ్యాణ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు

ధ్వాజరోహణంతో వేదోక్తంగా ప్రారంభం

తిరుపతి,ఫిబ్రవరి29 (ప్రజామంటలు):
తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం ధ్వజారోహణ ఘట్టంతో వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు స్వామివారికి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 6.30 నుండి 8.30 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మీన లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. కంకణబట్టార్ శ్రీ శేషాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జేఈవో శ్రీ వీరబ్రహ్మం మాడియాతో మాట్లాడుతూ, కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 29 నుండి మార్చి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. శ్రీనివాసమంగాపురంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 4న గరుడసేవ, మార్చి 5న స్వర్ణరథోత్సవం, మార్చి 7న రథోత్సవం, మార్చి 8న చక్రస్నానం జరుగనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. గురువారం రాత్రి 7 నుండి 8 గంటల వరకు స్వామివారు పెద్ద శేష వాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. తమిళనాడులోని తిరునిన్రవూరుకు చెందిన శ్రీమద్ రామానుజ కైంకర్య ట్రస్టు ప్రతినిధులు రెండు గొడుగులను కానుకగా అందించారు. ఈ గొడుగులను ఆలయం వద్ద జేఈవో వీరబ్రహ్మంకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకాధికారి మరియు సిపిఆర్వో డా.టి.రవి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



శరణాగతితోనే సాక్షాత్కారం !

తిరుమల, ఫిబ్రవరి 29 :
సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్త్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి ఉండాలని కోరుకుంటాడు. భక్తితో తనను శరుణు వేడుకున్న వారికి అండగా ఉంటానని చెబుతాడు. మన పురాణాలు, ఉపనిశత్తులు, అన్నీ ఇదే చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్త్వాన్నీ, లక్షణాల్నీ విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు
మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని
పట్ల... మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా... ఆ ఇష్టదేవతామూర్తి పైనే నిరంతరం లగ్నం కావాలి. ఇందులో ఏ దేవుడు గొప్ప అన్నది లేదు. అంతా సమానమే. అంతేకాని విష్ణువు, శివుడు వేరని మాత్రం కాదు. ఒకే భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్త్వాలుగా కనిపిస్తాడు. మనం ఏ రూపంలో భక్తితో కొలిస్తే భగవంతుడు ఆ రూపంలో మనకు సాక్షాత్కరిస్తాడు. మానవుడు తాను కల్పించుకొనే మానవ సంబంధాలనే భగవంతునితో కల్పించు కొని... తద్వారా భగవంతునికి మరింత చేరువ కాగలడు. భగవంతునితో అవిచ్ఛిన్నమైన నిరంతర సాన్నిహిత్యం కలిగిన నాడు మానవుడు నిత్యానంద స్థితిని చేరుకుంటాడు. లౌకికమైన బంధాల్నే నిష్కామంగా భగవంతునితో కల్పించుకుంటే, ఆ సంబంధాలే ముక్తిహేతువులౌతాయి.

ధరణి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు

1 నుంచి 9 వరకు ధరణిపై రాష్ట్రవ్యాప్త సదస్సులు

హైదరాబాద్,ఫిబ్రవరి29 **(ప్రజామంటలు):**

తెలంగాణలో ధరణి సమస్యల పరిష్కారానికి రేవంత్ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు కలెక్టర్లకు సీసీఎల్ఏ మార్గదర్శకాలు సూచించింది. మార్చి ఒకటి నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యలను పరిష్కారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో 24వ తారీఖున ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన రివ్యూలో ధరణి అప్లికేషన్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించింది. అందుకు అనుగుణంగా ధరణి కమిటీ కొన్ని సూచనలు చేసింది. తహశీల్దార్, ఆర్టీవో, అడిషనల్ కలెక్టర్లు, కలెక్టర్ల సమక్షంలో కమిటీలు పని చేస్తాయి. టైం లైన్ విధించి ఆ లోపు పెండింగ్ అప్లికేషన్లను క్లియర్ చేయాలని ఆదేశించింది. కరెక్షన్ చేసిన అప్లికేషన్ల వివరాలను ఎలక్ట్రానిక్స్ రికార్డ్స్ లో భద్రపరచాలని సూచించింది. ధరణి అడ్డం పెట్టుకొని ఆక్రమించిన ప్రభుత్వ భూముల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్, రైతుల పేర్లు తప్పుగా ఉండి ఆగిపోయిన అప్లికేషన్లు, ఫొటో మిస్ మ్యాచ్ వంటి పెండింగ్ అప్లికేషన్లను సత్వరమే పరిష్కరించాలి. అసైన్డ్ ల్యాండ్ ల సమస్యలు పరిష్కరించాలి. పాస్ బుక్ కరెక్షన్స్, పాస్ బుక్ లో మిస్ అయిన పేర్లు సర్వే నెంబర్లు, కాటా మర్జింగ్, ఒక మండల ఆఫీసులో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో కలిపి టీంలు ఏర్పాటు చేయాలి. పెండింగ్ అప్లికేషన్లను మోజుల వైస్ విభజించాలి. అభ్యర్థుల ఫోన్ నెంబర్ల ద్వారా వాట్సాప్ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం వెంటనే చేరవేయాలి అని ఆదేశాల్లో పేర్కొంది. అప్లికేషన్లను క్లియర్ చేసే ముందు ప్రభుత్వ రికార్డులో వాటి వివరాలను తప్పనిసరిగా చెక్ చేయాలని ప్రభుత్వం సూచించింది. అన్ని అప్లికేషన్స్ మార్చి ఒకటి నుంచి తొమ్మిది లోగానే క్లియర్ చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్లు పరిష్కరించడం ధరణి సమస్యలపై రివ్యూ నిర్వహించి సీసీఎల్ఏకు రిపోర్ట్ సబ్మిట్ చేయాలని ఆదేశాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది.

నిరుద్యోగులను నిరాశపర్చిన మెగా డిఎస్సీ

4 లక్షల మందికి 11,062 పోస్టుల నియామకమా - బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్

హైదరాబాద్,ఫిబ్రవరి29 **(ప్రజామంటలు):**

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది బీఎడ్ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. 11,062 పోస్టుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే దాదాపు 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులకు కేవలం 2692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించిందని, మీరు ఏటా రెండు సార్లు చేపట్టాలని ప్రవీణ్ కుమార్ కోరారు. నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చిన కొన్ని అంశాలను సీఎం రేవంత్ ముందు ఉంచి, వాటిని పరిశీలించాలని కోరారు. బీఎడ్ చేసిన వారు పాఠశాల విద్యా శాఖలో కేవలం స్కూల్ అసిస్టెంటుకు మాత్రమే అర్హులు. వాళ్ల సంఖ్య దాదాపుగా నాలుగు లక్షలు ఉన్నది. కాని కేవలం 2629 పోస్టులే ప్రకటిస్తున్నట్లుగా వార్తలొస్తున్నయి. ఈ పోస్టులు ఎలాగైనా పెంచే విధంగా చూడగలరని అన్నారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించింది. నిజానికి టెట్ సంవత్సరానికి రెండు పర్యాయాలు నిర్వహించాలి. ఈ సారి కూడా టెట్ నిర్వహించి నోటిఫికేషన్ వేయడం చేస్తే బాగుంటుంది. లేదా టెట్, డీఎస్సీ రెండూ ఒకే సారి కూడా చేస్తే చాలా మందికి అర్హత వచ్చే అవకాశం ఉంది. ఆన్లైన్ కాబట్టి పెద్దగా సమస్య ఉండక పోవచ్చు. ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంటు ప్రమోషన్లలో నిష్పత్తి ప్రస్తుతం 70:30 ఉంది. అంటే 70 శాతం పదోన్నతి, 30 శాతం డైరెక్టు రిక్రూట్మెంట్. దీని వల్ల బీఎడ్ అభ్యర్థులకు పోస్టులు తక్కువ కావడమే కాకుండా సంస్థలో లతిబిజ్గే÷తిబా దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే కొన్ని గురుకులాల్లో లాగా ఈ నిష్పత్తిని 50:50 లాగా సర్వీసు రూల్స్ను మారిస్తే అందరికీ లాభమైతది. . చాలా కాలంగా ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రిక్రూట్మెంట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆగి పోయింది. వీళ్లను ఎంత అర్జంటుగా రిక్రూట్ చేస్తే (ప్రతి స్కూల్కు ఒకరు) అంత మంది తెలంగాణ బిడ్డలు సృజనాత్మకంగా,ఆరోగ్యంగా తయారవుతారు. పాఠశాలల్లో మానసిక నిపుణులను ను నియమిస్తే తప్పకుండా విద్యార్థులపై ఒత్తిడి తగ్గి ఆత్మహత్యలు గణనీయంగా తగ్గే అవకాశముంది. డీఎస్సీ 2008 అభ్యర్థులు న్యాయం కోసం తొక్కని గడప లేదు. వారికి పక్క రాష్ట్రంలో న్యాయం జరిగింది. మన దగ్గర కూడా వాళ్ల కన్నీళ్లను తుడిచే ప్రయత్నం చేయగలరు. గురుకులం ఆశావహులు బ్యాక్ లాగ్ ఖాళీలను ఎలాగైనా నివారించేందుకు 'అవరోహణ క్రమంలో' రిక్రూట్మెంట్కు సంబంధించి ప్రభుత్వం నుండి శుభవార్త కోసం ఎదురు చూస్తున్నారని ప్రవీణ్ వివరించారు

కాంగ్రెస్, బిఆర్ఎస్ వాటర్ వార్

నేడు మేడిగడ్డకు బిఆర్ఎస్ నేతలు

పాలమూరుకు కాంగ్రెస్ నేతలు

పరస్పర విమర్శలతో రాజకీయ వేడి



హైదరాబాద్,ఫిబ్రవరి29 **(ప్రజామంటలు):**

తెలంగాణలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాటర్ వార్ పీక్ స్టేజ్కి వెళ్లింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై బీఆర్ఎస్ను టార్గెట్గా చేసుకొని కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఇప్పుడు అదే ప్రాజెక్టును ఆయుధంగా చేసుకొని హస్తం పార్టీపై బిఆర్ఎస్ కౌంటర్ అటాక్ ప్రారంభించింది. ఇందులో భాగంగా మార్చి 1 నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బీఆర్ఎస్.. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది. శుక్రవారం ఏడు బస్సుల్లో 150 మంది నేతలు మేడిగడ్డకు వెళ్లనున్నారు. అదేరోజు సాయంత్రం మేడిగడ్డ వద్ద కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంను ప్రభుత్వం విఫల ప్రాజెక్ట్గా చూపే కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అంతేకాకుండా.. రాజకీయంగా కూడా సవాల్ విసురుతోంది.. అయితే, కాళేశ్వరంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా బీఆర్ఎస్ చేపట్టిన మేడిగడ్డ పర్యటనకు కౌంటర్గా అధికారంలోని కాంగ్రెస్ పార్టీ మరో పర్యటనకు సిద్ధమైంది. పాలమూరు– రంగారెడ్డి పర్యటనకు పిలుపునిచ్చింది కాంగ్రెస్. రేపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటనకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహాబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. అక్కడ పర్యటించి.. ప్రెస్ మీట్ లు కూడా పెట్టనున్నారు. మేడిగడ్డ.. పాలమూరు రంగారెడ్డి.. ఇలా ఇటు బీఆర్ఎస్.. అటు కాంగ్రెస్.. ఇరు వర్గాలు ఒకే రోజు రెండు దారుల్లో ప్రాజెక్టుల బాట పట్టాయి. ఇరు పార్టీల నేతల మధ్య మాటలు అదే స్థాయిలో మంటలు రేపుతున్నాయి.. ఈ క్రమంలో మార్చ్ 1.. మరింత హీట్ ఖాయమని అర్థమవుతోంది. రేపు.. మాటల వార్.. మరింత తీవ్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందని .. రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన ఉష్ణోగ్రతలు

సాధారణంగా కంటే మూడు డిగ్రీల అధికం

హైదరాబాద్,ఫిబ్రవరి29
(ప్రజామంటలు):



తెలంగాణ, ఏపీలో ఎండల తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రాల్లో సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వెల్లడించారు. ఇక మధ్యాహ్న సమయంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలోని పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 33 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉంది. కాగా.. రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు 22 డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉంది. పగటిపూట వాతావరణం పొడిగా ఉంటుందని, ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో ఎండలు రోజురోజుకూ ముదురుతున్నాయి. మార్చి ప్రారంభం కాకుండానే ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు దాదాపు 4 డిగ్రీల మేర పెరిగినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు 32 నుంచి 37 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయని పేర్కొంది.ఇక రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత భారీగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. కానీ రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. మార్చి నెలలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గతేడాదిలాగే వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ రాత్రిపూట చల్లగా ఉన్నప్పటికీ పగటిపూట వేడిగా ఉంటుంది. గతేడాది ఇదే సమయానికి 15–20 డిగ్రీలు నమోదవగా%్ా% ఈసారి 32 డిగ్రీలు దాటింది. దీంతో ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మండిపోతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది సూర్య గతంలో ఎన్నడూ లేని రికార్డులను బద్దలు కొట్టాడు. విపరీతమైన వేడి కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదుతాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో వారు ఆందోళన చెందుతున్నారు.

జెనీవా వేదికగా మరోమారు పాక్కు చెంపదెబ్బ

ఘాటుగా విమర్శలను తిప్పికొట్టిన భారత్

జెనీవా,ఫిబ్రవరి29 **(ప్రజామంటలు):**

అంతర్జాతీయ వేదికపై భారత్ ను దోషిగా నిలబెట్టాలని ప్రయత్నించిన పాకిస్థాన్ కు మరోసారి భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (ఐఔఊఖీఅ)లో జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాదికి భారత్ గట్టిగా బుద్ధిచెప్పింది. ఉగ్ర దాడులతో పారిన రక్తంతో వారి చేతులు తడిసిపోయాయని న్యూదిల్లీ మండిపడింది. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు లేదని మరోసారి గట్టిగా హెచ్చరించింది. జెనీవా వేదికగా ఐరాస మానవ హక్కుల మండలి 55వ సమావేశం జరుగుతోంది. ఇటీవల ఈ సమావేశంలో జమ్మూకశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్, తుర్కియే లేవనెత్తాయి. మానవ హక్కుల అణచివేత జరుగుతోందని నోరుపారేసుకున్నాయి. ఈ ఆరోపణలకు భారత్ దీటుగా బదులిచ్చింది. 'రైట్ టు రిప్లై' అవకాశం కింద ఈ మండలికి భారత కార్యదర్శి అనుపమ సింగ్ తాజాగా మాట్లాడుతూ.. పాక్ తీరును ఎండగట్టారు. భారత్పై అసత్య ఆరోపణలు చేయడానికి అంతర్జాతీయ వేదికను పాక్ దుర్వినియోగం చేయడం దురదృష్టకరం. ఆ దేశం తమ ప్రసంగంలో జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించింది. వారికి మేం చెప్పేది ఒక్కటే..! కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్ మా దేశ అంతర్భాగాలే. మా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి ఆ దేశానికి ఎలాంటి హక్కు లేదు' అని అనుపమ స్పష్టం చేశారు.2023 ఆగస్టులో పాకిస్థాన్లోని జరన్వాలా నగరంలో మైనార్టీలపై దారుణమైన దాడులు జరిగాయి. 19 చర్చీలను తగలబెట్టారు. 89 క్రిస్టియన్ నివాసాలను కాల్చివేశారు. అలాంటి వారు మానవహక్కుల గురించి ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. వారు ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. వారి రక్తంతో పాక్ తడిసిపోయింది. అప్పుల ఊబిలో కూరుకుపోయింది. సొంత ప్రజల కష్టాలు తీర్చలేక ఆ ప్రభుత్వం విఫలమైంది. అలాంటి దేశం చేసే అసత్య ఆరోపణలపై మేం దృష్టి పెట్టాల్సిన అవసరం లేదు' అని దాయాదిని కడిగిపారేశారు. ఇక, జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన తుర్కియేపైనా భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. 'పాక్ మాటలకు వంతపాడుతూ తుర్కియే కూడా మా దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం విచారకరం. భవిష్యత్తులో మరోసారి ఇలా జరగకుండా.. అనుచిత వ్యాఖ్యలకు వారు దూరంగా ఉంటారని విశ్వసిస్తున్నాం' అని అనుపమ తెలిపారు..

మెట్రో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టండి

భారత్ ఎర్త్ మూవర్స్కు భట్టి ఆఫర్

హైదరాబాద్,ఫిబ్రవరి29 **(ప్రజామంటలు):**

తెలంగాణ రాష్ట్రంలో మెట్రో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ డితే..అవసరమైన భూమి, ఇతర వనరులు, సహకారం ప్రభుత్వ పక్షాన అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సచివాలయంలో భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ కంపెనీ సీఎండి శంతను రాయ్ బృందంతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. కంపెనీ బేస్ ఎక్కడ, ఏ ఏ రంగాల్లో పెట్టుబడులు, ఉత్పత్తులు సృష్టిస్తుందో అడిగి తెలుసుకున్నారు. మెట్రో రైల్ కోచ్ లు, రక్షణ, మైన్స్ వంటి రంగాల్లో తమ కంపెనీ పని చేస్తుందని సీఎండీ శంతను రాయ్ డిప్యూటీ సీఎం వివరించారు. బెంగళూరు కేంద్రంగా తమ కంపెనీ పని చేస్తుందని, రక్షణ రంగానికి సంబంధించి కేరళ రాష్ట్రంలోని పాలక్కడ్లో, సింగరేణిలో ఎర్త్ మూవర్స్ రంగాల్లో పనిచేస్తున్నట్లు వివరించారు. హైదరాబాద్లో ప్రాంతీయ కార్యాలయం ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్లో మెట్రో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున తాము రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. మెట్రో కోచ్ ఫ్యాక్టరీల తయారీలో ఇతర కంపెనీలకు ఉన్న తేడా ఏంటి? ధరలు, నాణ్యత వంటి అంశాల్లో మీకు ఉన్న ప్రత్యేకత ఏంటో కంపెనీ లెటర్ పై వివరించాలని తెలిపారు.సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిప కంపెనీ మెట్రో కోచ్ నమూనాను కంపెనీ సీఎండి శంతను రాయ్ బృందం డిప్యూటీ సీఎంకు అందజేసింది.

గ్యాస్ సబ్సిడీ అర్హులకు చేరేది రూ.415

లెక్కలు తీస్తున్న పౌరసరఫరాల శాఖ

హైదరాబాద్,ఫిబ్రవరి29 **(ప్రజామంటలు):**



సబ్సిడీ గ్యాస్ పథకానికి అర్హుల జాబితా రూపొందించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ.. ఏడాదికి ఎవరికి ఎన్ని సిలిండర్లు ఇవ్వాలన్న దానిపై లెక్కలు సిద్ధం చేసింది. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి అర్హులైన వారి మూడేళ్ల వినియోగాన్ని పరిగణనలోకి తీసుకుంది. ఈ మేరకు ఏటా ఇవ్వాల్సిన గరిష్ట సిలిండర్ల సంఖ్య ఎనిమిదిగా తేల్చింది. ఈ పథకానికి తొలుత 39.78 లక్షల మందిని అర్హులుగా తేల్చగా.. తర్వాత ఆ సంఖ్య 39.50 లక్షలకు తగ్గింది. ఇది మరింత తగ్గవచ్చని అధికార వర్గాల సమాచారం. అర్హులైన వారిలో దాదాపు 9.10 లక్షల మంది అత్యధికంగా ఏటా 8 గ్యాస్ సిలిండర్లు చొప్పున వినియోగిస్తారని అధికారులు లెక్కలు తేల్చారు. దీంతో ఈ పథకం కింద సబ్సిడీపై ఇవ్వబోయే సిలిండర్ల సంఖ్య ఏడాదికి ఎనిమిదిగా నిర్ధారించారు. మొత్తంగా ప్రభుత్వం భరించాల్సిన సబ్సిడీ నెలకు రూ.71.27 కోట్లు, ఏడాదికి రూ.855.2 కోట్లుగా తేలింది. రాష్ట్ర ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకానికి ఈ నెల 27న జీవో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఉజ్వల కనెక్షన్ వినియోగదారులకు రూ.38.57 కోట్లు, సాధారణ గ్యాస్ కనెక్షన్ దారులకు రూ.816.65 కోట్లు అవుతుందని అంచనా వేశారు. రాష్ట్రంలో 11.58 లక్షల మంది ఉజ్వల గ్యాస్ కనెక్షన్ దారులు ఉన్నా.. సబ్సిడీ సిలిండర్ కోసం 5.89 లక్షల మంది మాత్రమే అప్లై చేసుకున్నారు. అయితే, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పై కేంద్రం ప్రతి సిలిండర్ కు రూ.340 సబ్సిడీ ఇస్తుండడంతో వీటిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.155 చొప్పున రాయితీ ఇస్తే సరిపోతుంది. కాగా, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మూడేళ్ల గ్యాస్ వాడకం లెక్కలు తీయగా.. కొందరు అతి తక్కువ గ్యాస్ వినియోగిస్తుంటే మరికొందరు అసలు గ్యాస్ వాడడం లేదని తేలింది. గత మూడేళ్లలో సిలిండర్ ను ఒక్కసారి కూడా తీసుకోని వినియోగదారుల సంఖ్య 1,10,706గా ఉంది. వీరిలో సాధారణ కనెక్షన్ దారులు 92,633 మంది కాగా, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఉన్న వారు 18,073 మందిగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో సాధారణ ప్రజలతో పాటు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్న వారిని కూడా మహాలక్ష్మి పథకం కిందకు తీసుకువస్తున్నారు. అయితే, పథకం లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ తీసుకున్నప్పుడు పూర్తి ధర చెల్లించాల్సిందేనని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది. ఆ తర్వాత రూ.500 అదనంగా చెల్లించిన ధరను ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రీయింబర్స్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తోన్న రూ.40 రాయితీని కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు సమాచారం. హైదరాబాద్ లో సిలిండర్ ధర రూ.955 ఉంటే.. వినియోగదారుడు చెల్లించాల్సిన రూ.500, కేంద్ర రాయితీ రూ.40 పోనూ మిగతా రూ.415ని రాష్ట్ర ప్రభుత్వం రాయితీగా బ్యాంక్ ఖాతాలో జమ చేస్తుందని తెలుస్తోంది.

పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

కెసిఆర్ వల్లనే పాలమూరు ఆగం

కాంగ్రెస్ నేత వంశీచంద్ రెడ్డి ఆరోపణ

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి29
(ప్రజామంటలు):



బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ వల్లనే పాలమూరు ఆగమైందని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పాలమూరుకు ఒక్క చుక్కరలేదని విమర్శించారు. ఈ మేరకు పాలమూరు ప్రజల తరుపున కేసీఆర్ కు బహిరంగ లేఖ రాశారు. పాలమూరుకు కల్వకుర్తి, నెట్టంపాడు, జూరాల, డిండి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు వస్తున్నాయని చెప్పారు . కృష్ణ బేసిన్ నీళ్ళు తమకు రావాల్సింది పెన్నా బేసిన్ ద్వారా ఆంధ్రవాళ్లు నీళ్లు తరలించుకు పోతున్నారని లేఖలో ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాలతో రాష్ట్రాన్ని సాధిస్తే .. కేసీఆర్ కుటుంబ పాలన చేశారని విమర్శించారు. పాలమూరు ఓట్లతో రాజకీయ పునర్జన్మ పొందిన కేసీఆర్... నీళ్లు ఆంధ్రా వాళ్లకు, నియామకాలు ఆయనకుటుంబానికి, నిధులు ఆంధ్రా కాంట్రక్టర్ లకు అప్పగించి లక్షల కోట్లు కమిషన్ తీసుకున్నారని ఆరోపణలు గుప్పించారు. తప్పు చేయలేదని చెప్పే దమ్ము ధైర్యం ఉంటే కేసీఆర్ మహాబూబ్ నగర్ నుంచి పోటీ చేయాలని వంశీచంద్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ పదేళ్ల పాటు దుర్మార్గపు పాలన కొనసాగించారని, తెలంగాణ ప్రజలను మోసం చేసి కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందని వంశీచంద్?రెడ్డి లేఖలో తెలిపారు. రేవంత్ ప్రజా పాలన చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు. అబద్దపు మాటలు చెబుతూ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

కాళేశ్వరంలో అవినీతి ఎక్కడో చూపాలి: కర్నె

హైదరాబాద్,ఫిబ్రవరి29(ప్రజామంటలు):



కాళేశ్వరం ప్రాజెక్ట్లో లక్షకోట్ల రూపాయల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని.. ఎక్కడ అవినీతి జరిగిందో ఆధారాలు చూపించాలని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ ప్రాజెక్ట్ ఉపయోగం ఏంటో రేపు (శుక్రవారం) చూపిస్తామన్నారు. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా చేస్తామని మంత్రులు అంటున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ నడిబొడ్డున కట్టిన సచివాలయం, అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చి వేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి యాత్రలు చేయాల్సింది పోయి తమకు పోటీగా యాత్రలు చేస్తున్నారని కర్నె ప్రభాకర్ విమర్శలు గుప్పించారు.

నేడు బిఆర్ఎస్ కాలేశ్వరం టూరు

రంగారెడ్డి-పాలమూరుకు కాంగ్రెస్ నేతల పిలుపు

హైదరాబాద్,ఫిబ్రవరి29(ప్రజామంటలు):

కాళేశ్వరంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా బీఆర్ఎస్ చేపట్టిన మేడిగడ్డ పర్యటనకు కౌంటర్గా కాంగ్రెస్ మరో పర్యటనకు సిద్ధమైంది. పాలమూరు – రంగారెడ్డి పర్యటనకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. శుక్రవారం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటనకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహాబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు రంగారెడ్డిని విస్మరించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఛలో పాలమూరు రంగారెడ్డి పర్యటనకు హస్తం నేతలు పిలుపునిచ్చారు. మరోవైపు రేపు ఛలో మేడిగడ్డకు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం 8 గంటలకు తెలంగాణ భవన్ నుంచి బీఆర్ఎస్ నేతలు బయలు దేరనున్నారు. మేడిగడ్డ విజిట్ చేసే బృందంలో ఎమ్మేల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మాజీ ఎమ్మేల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు ఉన్నారు. ఏడు బస్సుల్లో 150 మంది నేతలు మేడిగడ్డకు పయనంకానున్నారు. మధ్యాహ్నం భూపాల పల్లిలో లంచ్ చేయనున్నారు. సాయంత్రం మేడిగడ్డ వద్ద కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. రిటైర్డ్ ఇంజినీర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంను ప్రభుత్వం విఫల ప్రాజెక్ట్గా చూపే కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజ్ మాత్రమే కాదని గులాబీ పార్టీ చెబుతోంది. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు చెప్పడానికే చలో మేడిగడ్డ అని నేతలు అంటున్నారు. కుంగిన బ్యారేజ్కు మరమత్తులు చేసి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తున్నారు. చలో మేడిగడ్డకు ఆటంకాలు లేకుండా బీఆర్ఎస్ జాగ్రత్త చర్యలు చేపట్టింది. ముందే మేడిగడ్డ టూర్ షెడ్యూల్, రూట్ మ్యాప్ను డీజీపీకి నేతలు అందజేశారు.

ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయండి

డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ వినతి



హైదరాబాద్,ఫిబ్రవరి 29 **(ప్రజామంటలు):** అంబేదర్కర్ ఓవర్ సీస్ స్కాలర్‌షిప్‌లకు నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఉపకార వేతనం తదుపరి విడుత నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం విదేశాల్లో చదువు కుంటున్న 7 వేల మందికిపైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన తెలంగాణ విద్యార్థులకు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌లు అందించామని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. అమెరికాలో

అమన్ ఖాన్ తుఫాను బ్యాటింగ్..



ఐపీఎల్ 2024 వేలంలో రూ. 20 లక్షల బేస్ ప్రైస్‌కి కూడా అమ్ముడుపోని అమన్ ఖాన్ బ్యాట్‌తో రచ్చ సృష్టించాడు. డివై పాటిల్ రెడ్ జట్టు తరపున ఆడుతున్న అమన్ 49 బంతుల్లో 12 ఫోర్లు, మూడు సిక్సర్లతో 89 పరుగులతో అజేయంగా నిలిచాడు. దీంతో కృనాల్ పాండ్యా సారథ్యంలోని జట్టు నిర్దేశించిన 170 పరుగుల లక్ష్యాన్ని 15 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 7 వికెట్ల తేడాతో సులభంగా గెలిచింది. అమన్ ఐపీఎల్ లీగ్ చరిత్రలో 12 మ్యాచ్‌లలో 115 పరుగులు మాత్రమే చేయగలిగాడు. గత 2023 సీజన్‌లో, అతను ఢిల్లీ క్యాపిటల్స్‌లో భాగంగా ఉన్నాడు. కానీ, ఈ సీజన్‌లో అతన్ని ఎవరూ కొనుగోలు చేయకపోవడం గమనార్హం.డివై పాటిల్ మైదానంలో తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇన్‌కమ్ ట్యాక్స్ జట్టుకు శుభారంభం లభించకపోవడంతో స్కోరు 63 పరుగుల వద్ద ఐదు వికెట్లు పడిపోయాయి. ఆ తర్వాత, గౌరవ్ జాతర్ 22 బంతుల్లో 6 ఫోర్లు, రెండు సిక్సర్లతో 47 పరుగులు చేసి ఇన్నింగ్స్ ఆడగా, చివరకు నంబర్-9లో వచ్చిన లలిత్ యాదవ్ 15 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ తో అజేయంగా 32 పరుగులు చేశాడు. వీరిద్దరి ఇన్నింగ్స్‌తో తొలుత బ్యాటింగ్ చేసిన ఇన్‌కమ్ ట్యాక్స్ టీమ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 169 పరుగులు చేసింది. డివై పాటిల్ రెడ్ జట్టులో వరుణ్ చక్రవర్తి గరిష్టంగా మూడు వికెట్లు పడగొట్టాడు.170 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన డివై పాటిల్ రెడ్ జట్టుకు సిద్ధార్థ్ పాటిదార్, అమన్ ఖాన్ ఓపెనర్లు వచ్చారు. ఈ ఇద్దరి మధ్య 57 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం ఉంది. తర్వాత పాటిదార్ 13 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 23 పరుగులు చేశాడు. మరో ఎండ్‌లో అమన్ ఖాన్ బ్యాట్‌తో పరుగులు చేస్తూనే ఉన్నాడు. అమన్ 49 బంతుల్లో 12 ఫోర్లు, మూడు సిక్సర్లతో 89 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడగా, నితీష్ రాణా కూడా 18 బంతుల్లో నాలుగు సిక్సర్లతో 37 పరుగులు చేశాడు. దీంతో డివై పాటిల్ రెడ్ జట్టు 15 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసి ఐదు ఓవర్లలో ఏడు వికెట్ల తేడాతో కృనాల్ పాండ్యా జట్టును గెలిపించింది.

112 ఏళ్ల రికార్డును సమం చేసే అవకాశం



ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో నాలుగో మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత జట్టు ఇప్పటికే సిరీస్‌లో 3-1తో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించింది. ఈ టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో, టీమ్ ఇండియా ఇంగ్లాండ్ చేతిలో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. అయితే, ఆ తర్వాత భారత జట్టు అద్భుతమైన ఎదురుదాడితో వరుసగా 3 మ్యాచ్‌లు గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకుంది. అదే సమయంలో, ధర్మశాల మైదానంలో జరిగే చివరి మ్యాచ్‌లో టీమిండియా విజయంపై కన్నేసింది. దీని కారణంగా భారత జట్టు కూడా భారీ రికార్డును సమం చేసేందుకు సిద్ధమైంది. భారత్, ఇంగ్లండ్ మధ్య ఈ టెస్టు సిరీస్‌లో చివరి మ్యాచ్ మార్చి 7 నుంచి ధర్మశాల మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే టీమిండియా 5 మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకుంటుంది. ఇలా చేయడంలో టీమ్ ఇండియా సఫలమైతే, 5 మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఓడి 4-1తో సిరీస్‌ను కైవసం చేసుకోవడం 112 ఏళ్ల తర్వాత టెస్టు క్రికెట్‌లో రెండోసారి అవుతుంది. అంతకుముందు 1912లో ఇంగ్లండ్ జట్టు ఈ ఘనత సాధించింది. టెస్టు క్రికెట్‌లో ఇది ఇప్పటివరకు మూడుసార్లు జరిగింది. ఇందులో ఆస్ట్రేలియా 1897-98, 1901-02 సంవత్సరాల్లో ఈ ఫీట్‌ను చేయగా, ఇంగ్లండ్ ఒకసారి చేసింది.



చరిత్ర సృష్టించిన నెదర్లాండ్స్ క్రికెటర్

నెదర్లాండ్స్ క్రికెటర్ (మైకేల్ లెవిట్ చరిత్ర సృష్టించారు. అంతర్జాతీయ టీ20 ల్లో అత్యధిక స్కోరు చేసిన నెదర్లాండ్స్ బ్యాటర్ లెవిట్ (135) రికార్డు నమోదు చేశారు. నమీబియాతో జరిగిన మూడో టీ20లో అతడు 62 బంతుల్లో 135 పరుగులతో విధ్వంసం సృష్టించారు. ఇందులో 11 ఫోర్లు, 10 సిక్స్ లు ఉన్నాయి. అతనికి తోడుగా వన్‌డౌన్ బ్యాటర్ సైబ్రండ్ ఎంగెల్బ్రెట్ సూపర్ హాఫ్ సెంచరీ(40 బంతుల్లో 75 పరుగులు) చేశాడు. లెవిట్ స్ట్రైక్‌రేటు 217.74గా నమోదు కాగా.. సైబ్రండ్ స్ట్రైక్‌రేటు 187.50 కావడం విశేషం. లెవిట్, సైబ్రండ్ కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 178 పరుగులు జోడించారు. నెదర్లాండ్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి ఏకంగా 247 పరుగులు చేసింది. కాగా తాను ఆడిన తొలి 2 మ్యాచ్లలోనే లెవిట్ ఓ ఫిఫ్టీ, హండ్రెడ్ బాదడం విశేషం.

టీమిండియా జట్టును
ప్రకటించిన బీసీసీఐ

ధర్మశాలలో ఇంగ్లండ్‌తో) జరగనున్న ఐదవ టెస్టు మ్యాచ్ కు టీమిండియా జట్టును బీసీసీఐ ప్రకటించింది. వైస్-కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా తొలి టెస్టు తర్వాత గాయపడిన బ్యాటర్ కేఎల్ రాహుల్ చివరి టెస్టుకు కూడా దూరమయ్యాడు. కాగా ఇప్పటికే టీమిండియా 3-1తో సిరీస్ ను గెలుచుకుంది. చివరి టెస్టులో నైనా గెలిచి పరువు కాపాడుకోవాలని ఇంగ్లండ్ చూస్తుంది. కాగా ధర్మశాలలో జరిగే ఈ టెస్టు టీమిండియా స్పిన్నర్ అశ్విన్ కు, ఇంగ్లండ్ బ్యాటర్ బెయిర్ స్టో లకు వందో టెస్టు కావడం కావడం విశేషం. 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో రెండు వేర్వేరు ఆటగాళ్లు ఒకే మ్యాచ్ లో వందవ టెస్టు ఆటడం ఇది మూడో సారి మాత్రమే. రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ , రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (డబ్ల్యూకే), కెఎస్ భరత్ (డబ్ల్యుకె), దేవదత్ పడిక్కల్, ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజా , అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ , మొహమ్మద్. సిరాజ్, ముఖేష్ కుమార్, ఆకాష్ దీప్

టెస్ట్ ర్యాంకింగ్స్ లో జైస్వాల్, గిల్ దూకుడు



దుబాయ్: ఐసీసీ తాజా ర్యాంకింగ్స్ టీమిండియా యువ ఆటగాళ్లు సత్తా చాటారు. సొంతగడ్డపై ఇంగ్లండ్ జరుగుతున్న టెస్టు సిరీస్ లో మన కుర్రోళ్లు దుమ్ములేపుతున్నారు. దాంతో భారత జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఐదు మ్యాచ్ ల సిరీస్ ను 3-1తో కైవసం చేసుకుంది. ఇక ఐసీసీ విడుదల చేసిన తాజా టెస్టు ర్యాంకింగ్స్ లో యశస్వి జైస్వాల్, ధృవ్ జురెల్, శుభమాన్ గిల్ తదితరులు తమ స్థానాలను మెరుగుపర్చుకున్నారు. రాంచీ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో రెండు ఇన్నింగ్స్ లో వరుసగా 73, 37 పరుగులు చేసిన జైస్వాల్ కెరీర్ బెస్ట్ ర్యాంక్ ను సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం జైస్వాల్ 727 రేటింగ్ పాయింట్లతో 12వ ర్యాంక్ కు చేరాడు. ఈ సిరీస్ లో అద్భుత ప్రదర్శన చేస్తున్న జైస్వాల్ ఇప్పటివరకు 8 ఇన్నింగ్స్ లో ఏకంగా 93 సగటుతో 655 పరుగులు సాధించాడు. అందులో రెండు డబుల్ సెంచరీలు, రెండు అర్ధ శతకాలు ఉన్నాయి. మొత్తంగా 22 ఏళ్ల ఈ యువ ఓపెనర్ టీమిండియా విజయాల్లో తనదంటూ ముద్రవేసుకున్నాడు. ఇక మరో స్టార్ యువ బ్యాటర్ శుభ్ మన్ గిల్ కూడా తన ర్యాంక్ ను మెరుగుపర్చుకున్నాడు. నాలుగు టెస్టులో రాణించిన గిల్ నాలుగు స్థానాలు ఎగబాకి టాప్ ర్యాంక్ కు చేరాడు. మరోవైపు ఈ సిరీస్ తో అరంగేట్రం చేసిన యువ వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ ధృవ్ జురె చిరస్మరణీయ ప్రదర్శనలతో ఆకట్టుకున్నాడు. రాంచీ టెస్టు గెలవడంలో ముఖ్య పాత్ర పోషించిన ధృవ్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడు.

టీమిండియా ప్లేయర్స్‌కి బీసీసీఐ జాక్‌పాట్

టెస్ట్ క్రికెట్‌పై ఆసక్తిని పెంచేందుకు భారత ఆటగాళ్లకు బంపర్ బొనంజాలు ప్రకటించేందుకు సిద్ధమైంది బీసీసీఐ. ఆటగాళ్లను ఆకర్షించేందుకు ఆర్థికపరమైన తాయిలాలు సిద్ధం చేసిందట బోర్డు. ఈ విషయంపై ఇప్పటికే టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో చర్చలు జరుపుతున్నారట బోర్డు పెద్దలు. ఓ ఆటగాడు ఏడాది మొత్తంలో అన్ని రంజీ మ్యాచ్‌లు ఆడితే.. రూ. 75 లక్షలు, అదే ఓ ప్లేయర్ ఏడాదిలో జరిగే అన్ని అంతర్జాతీయ టెస్టు మ్యాచ్‌లు ఆడితే.. రూ. 15 కోట్లు ఇవ్వాలని బీసీసీఐ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఇదే జరిగితే టెస్ట్ క్రికెట్‌కు ఆదరణ పెరుగుతుంది. అలాగే ఆటగాళ్ళ ఐపీఎల్ కాంట్రాక్టులతో పోలిస్తే ఈ డబ్బు ఏమాత్రం తీసిపోదని బీసీసీఐ పెద్దలు భావిస్తున్నారట. మరోవైపు బీసీసీఐ 2024-25 కాంట్రాక్టుల్లో 30 మంది ఆటగాళ్లు చోటు సంపాదించుకున్న విషయం తెలిసిందే.

ఏ గ్రేడ్ - రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా

ఏ గ్రేడ్ - అశ్విన్, షమీ, సిరాజ్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా

బీ గ్రేడ్ - సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్

సీ గ్రేడ్ - రింకూ సింగ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శార్దూల్ ఠాకూర్, శివమ్ దూబే, రవి బిష్ణోయ్, జితేష్ శర్మ, వాషింగ్టన్ సుందర్, ముఖేష్ కుమార్, సంజూ శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, కెఎస్ భరత్, ప్రసిద్ధ్ కృష్ణ, అవేశ్ ఖాన్, రజత్ పటిదార్

పీఎస్ఎల్‌లో ఆరిఫ్ యాకూబ్ అరుదైన రికార్డు



క్రికెట్‌లో ఎవరు.? ఎప్పుడు.? జీరో నుంచి హీరో అవుతాడు.. ఎవ్వరం చెప్పలేం. ప్రస్తుతం పాకిస్థాన్‌కు చెందిన 29 ఏళ్ల లెగ్ స్పిన్నర్ ఆరిఫ్ యాకూబ్ కూడా ఇదే తరహాలో హీరోగా మారాడు. ఫిబ్రవరి 26 సాయంత్రం, అతడు లాహోర్ పిచ్‌పై బంతులతో విధ్వంసం సృష్టించాడు. కట్ చేస్తే.. పీఎస్ఎల్‌లో అరుదైన రికార్డు క్రియేట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో 202 పరుగుల లక్ష్యఛేదనతో బరిలోకి దిగిన ఇస్లామాబాద్ యునైటెడ్.. పెషావర్ జల్మీ జట్టుకు చెందిన ఆరిఫ్ యాకూబ్ మెరుపులకు ఓటమిపాలైంది.ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టులో గందరగోళం సృష్టించాడు ఆరిఫ్ యాకూబ్. ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఆరిఫ్ యాకూబ్ అద్భుతమైన బౌలింగ్‌తో 6 బంతుల్లో 4 వికెట్లు పడగొట్టాడు. ఆ ఓవర్ తొలి బంతికి కొలిన్ మున్రోను ఆరిఫ్ యాకూబ్ అవుట్ చేశాడు. రెండో బంతికి 1 పరుగు ఇచ్చాడు. మూడో బంతికి హైదర్ అలీని పెవిలియన్ చేర్చాడు. మళ్లీ నాలుగో బంతికి సింగిల్ ఇచ్చాడు. 5వ బంతికి ఫహీమ్ అష్రఫ్, 6వ బంతికి హునైన్ షా వికెట్లను తీశాడు. ఈ ఓవర్‌కు ముందు ఆరిఫ్ యాకూబ్ 1 వికెట్ మాత్రమే సాధించాడు. కానీ 19వ ఓవర్ ముగిసేసరికి.. అతడు మొత్తంగా 4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. అలాగే పీఎస్ఎల్‌లో ఒకే ఓవర్‌లో 4 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా రికార్డు సృష్టించాడు.

FORM IV

Statement about ownership and other particulars about newspaper Praja Mantalu, Telangana Natioal Daily, to be published in the first issue every year after the last day of February

1.	Place of publication :	JAGTIAL
2.	Periodicity of its publication :	DAILY
3	Printer's Name :	Ch.V.PRABHAKAR RAO
	Nationality :	INDIAN
	Address	6-3-144 BRAHMANWADA JAGTIAL 505327
4	Publisher's Name	Ch.V.PRABHAKAR RAO
	Nationality :	INDIAN
	Address	6-3-144 BRAHMANWADA JAGTIAL 505327
5.	Editor's Name	:Ch.V.PRABHAKAR RAO
	Nationality :	INDIAN
	Address	6-3-144 BRAHMANWADA JAGTIAL 505327

6. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one per cent of the total capital. — Ch.V.Prabhakar Rao, JAGTIAL 505327

I, Ch.V.Prabhakar Rao, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
(Ch.V.Prabhakar Rao)
Signature of Publisher

Date: 01-03-2024

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com

ప్రజా మంటలు

తెలంగాణలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్

ప్రకనను విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి
11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు
మార్చి 4నుంచి ఎప్రిల్ 2 వరకు దరఖాస్తుల స్వీకరణ

గతేడాది విడుదల చేసిన డీఎస్సీకి 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించారు. గత దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొనేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. అప్పట్లో దరఖాస్తు చేసుకున్న వారు తాజాగా మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. మే నెలలో డీఎస్సీ రాత పరీక్షలను కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించే అవకాశం ఉన్నది. మొత్తం 10 రోజుల పాటు ఈ పరీక్షలు జరుగుతాయి. ఒకే అభ్యర్థి సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్‌లో గణితం, ఫిజిక్స్ వంటి వివిధ స్టబ్జెక్టులకు పోటీపడనున్న నేపథ్యంలో పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఽరాష్ట్రంలోని నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్‌పై భారీగా ఆశలు పెట్టుకున్నారు. దాదాపు 4 లక్షల మంది ఇప్పటికే ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణులయ్యారు. వాళ్లంతా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రశ్నపత్రాలు మొదలుకొని ఫలితాల వరకూ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఇందులో భాగంగా సాఫ్ట్‌వేర్ రూపకల్పనపై మరింతగా దృష్టి పెట్టారు. పాస్‌వర్డ్స్, ఆన్‌లైన్ వ్యవస్థ భద్రతాంశాలను ఉన్నతాధికారులు సమీక్షించారు. సాంకేతిక విభాగంలో ప్రైవేటు సంస్థల పాత్ర ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు విద్యాశాఖ సిబ్బందిని ఆదేశించారు. కీలకపాత్ర పోషించే అధికారులు ప్రతి అంశాన్నీ పరిశీలించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.

ధరణి ధరఖాస్తులకు మోక్షం..!

మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం

ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలో ఉండడంతో ధరణి పోర్టల్ సమస్యలపై దృష్టి పెట్టింది. పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. ఇప్పటికే ఏర్పాటైనా కమిటీ నుంచి మధ్యంతర నివేదికను తీసుకున్న సర్కార్.. తక్షణమే చేయాల్సిన మార్పులపై ఫోకస్ పెట్టింది. అందులో భాగంగానే తాజాగా మార్గదర్శకాలను విడుదల చేసింది. చిన్నచిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని చూస్తోంది ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కన్వీనర్ గా భూ పరిపాలన ప్రధాన కమీషనర్ నవీన్ మిత్తల్ వ్యవహరిస్తున్నారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్ రేమండ్ పీటర్, భూ చట్టాల నిపుణులు మా భూమి సునీల్, విశ్రాంతి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, బి మధుసూదన్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ధరణి పోర్టల్ సమస్యలపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. కాగితాల నుంచి కంప్యూటర్లకు ఎక్కిన భూమి/ రెవెన్యూ రికార్డులే ధరణి. అప్పటి 1బి రికార్డే ఇప్పుడున్న ధరణి. 80వ దశకంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సి.ఎల్.ఆర్, ఆ తర్వాత ఎన్.ఎం.పి, ఇప్పుడు అమలులో ఉన్న డి.ఐ.ఎల్.ఆర్.ఎం.పి పథకాలు భూమి రికార్డులను కంప్యూటరీకరించాలని అంటున్నాయి. అయితే భూమి రికార్డులు కాగితాల్లో ఉండొద్దు, కంప్యూటర్ లోనే ఉండాలని ధరణి నిర్దేశిస్తుంది. భూమి రికార్డులన్నీ కంప్యూటర్లోనే ఉండాలి. భూమిపై హక్కులు వచ్చిన వెంటనే రికార్డులు మారాలి. అంతిమంగా భూ రికార్డులకు ప్రభుత్వమే హామీ ఇచ్చే వ్యవస్థ తేవాలి అనేది ఈ పథకాల లక్ష్యాలు.

నిధుల సమస్యలపై ఫైనాన్స్ కమిషన్‌కు వెళ్లాలి
ప్రత్యేక దేశం అంటూ విభజన చేస్తారా
ఎంపి సురేశ్ తీరుపై మండిపడ్డ నిర్మలాసీతారామన్

కట్టుబడి ఉంది. దాని పాత్ర అంతవరకే ఉంటుంది. ఒక వేళ నిధులు పొందాలనుకుంటే కమిషన్‌కు రాష్ట్రాలు తమ సమస్యలు చెప్పుకోవాల్సి ఉంటుంది. అప్పుడు నిధులు మంజూరు అవుతాయి. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో బలం ఉంటుంది. కాబట్టి దక్షిణాది రాష్ట్రాలను వేరుగా పరిగణించలేము. వాటన్నింటిని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయడమన్న డిమాండ్ ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఇండెక్స్‌లో మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయి. రాష్ట్రానికి ఎక్కువగా నిధులు కావాలంటే కమిషన్‌ను సంప్రదించాల్సిందే. మీరు ఒక బాధ్యతాయుతమైన పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ దేశ విభజన డిమాండ్ చేస్తున్నారు. మీ వ్యాఖ్యలు తప్పు' అని నిర్మలమ్మ పేర్కొన్నారు. ఈ అంశంపై ఇటీవల పార్లమెంట్ దద్దరిల్లింది. సురేశ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. అనంతరం హస్తం పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున స్పందిస్తూ.. దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనేదే కాంగ్రెస్ సిద్ధాంతమని, విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలపదని స్పష్టం చేశారు.

పదవులకు రాజీనామా చేసి బరిలోకి దిగుదాం

కోటా అయితే.. రాహుల్, ప్రియాంకా గాంధీది ఏం కోటా రేవంత్‌ది పేమెంట్ కోటానా.. అలా సీటు తెచ్చుకున్నందుకు రేవంత్.. దిల్లీకి పేమెంట్ చేయాలి. బ్యాగులు మోయాలి. ఇందుకోసం బిల్డర్లు, వ్యాపారులను బెదిరించాలి. అందుకే భవన నిర్మాణ అనుమతులు ఆపారు. ఇప్పటివరకు ఎన్ని అనుమతులు ఇచ్చారో చెప్పాలి. త్వరలో బిల్డర్లు, వ్యాపారులు రేవంత్ తీరును వ్యతిరేకిస్తూ రోడ్డు ఎక్కుతారు. ఆయనే సీఎం అని ఎన్ని సార్లు చెబుతారు. ఆయనకు తానే సీఎం అన్న నమ్మకం లేదా? మా ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగి ఉండొచ్చు. పాలనలో అన్నీ సీఎం, మంత్రులకు తెలియాలని లేదు. తప్పులు జరిగాయనుకుంటే విచారించి చర్యలు తీసుకోండి' అని చెప్పారు. రాష్ట్రంలో ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం సిల్లీ రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. గురువారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన కేటీఆర్.. మాకుకు సెన్స్ లేదని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారని.. మరి సెన్స్ ఉండి నీళ్లు వృధా పోతుంటే కాంగ్రెస్ వాళ్లు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. రేపు మేడిగడ్డ,అన్నారం పర్యటనకు వెళ్తున్నాం. మేడిగడ్డ దగ్గర కుంగిన పిల్లర్లు, అన్నారం బ్యారేజ్ లను పరిశీలిస్తాం. అన్నారం బ్యారేజ్ దగ్గర మీడియా సమావేశం నిర్వహిస్తాం. కడియం శ్రీహరి, హరీష్ రావు ఇద్దరు రెండు బ్యారేజ్ లపై మాట్లాడుతారు. ప్రాజెక్టు కుంగడం.. ఇదేం కొత్తది కాదు. ఈ విషయంలో రాజకీయాలు చేయడం తగదు అంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి కేటీఆర్ హితవు పలికారు. డ్యాం సేఫ్టీ అధికారులు ప్రాజెక్టు కుంగిన దగ్గర సాయిల్ టెస్ట్ చేశారా?. కనీసం కింద దిగకుండా పై పైన చూసి పోవటం కాదు. దీన్ని ప్రామాణికంగా చేసుకొని మాట్లాడటం సరికాదు. మార్చి 1 తర్వాత నీళ్ళు ఇచ్చే పరిస్థితి లేదు. సెన్స్ మాకు లేదు అంటున్నారు.. ఉండి మీరు నీళ్లు వృధాగా పోతుంటే మీరేం చేస్తున్నారు?. అందర్నీ తికమక పెడుతున్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో పోటీ చేద్దాం. నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేస్తా. సీఎం పదవికి రాజీనామా చేసి రేవంత్ పోటీ చేయాలి. మల్కాజ్‌గిరిలో తేల్చుకుందాం.. ఇద్దరిలో ఎవరు గెలుస్తారో చూద్దాం' అని సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

బిఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

బిజెపిలో చేరిన నాగర్‌కర్నూల్ ఎంపి రాములు
కండువా కప్పి ఆహ్వానించిన బిజెపి నేతలు



తెలంగాణలో బిఆర్ఎస్ పని అయిపోయిందన్న లక్ష్మణ్

రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు దీకే అరుణ పాల్గొన్నారు.కాగా, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, రాములుకు మధ్య విభేదాలు ముదిరాయి. తానే ఎంపీ అభ్యర్థిని అంటూ బాలరాజు ప్రచారం చేసుకుంటుండటంతో రాములు బీఆర్ఎస్‌ను వీడినట్లు తెలుస్తుంది. తెలంగాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్ కు వరస షాక్ లు తగులుతున్నాయి. గులాబీ పార్టీ నుంచి బీజేపీ, కాంగ్రెస్ లోకి చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిపోతోంది. తాజాగా నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ రాములు, ఆయన కుమారుడు భరత్ లు బీజేపీలో చేరారు. ఇంఛార్జ్ తరుణ్ చుగ్, కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో కాషాయ జెండా కప్పుకున్నారు. పార్టీ సభ్యత్వం అందుకున్నారు. వీరితో పాటు లోక్ నాథ్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డిలు బీజేపీలోకి చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ మాట్లాడుతూ మచ్చలేని మనిషి ఎంపీ రాములు అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీది ముగిసిపోయిన అధ్యాయం అని, అది మునిగిపోయిన పడవ అని అన్నారు. బీఆర్ఎస్ నియంతృత్వ పాలన భరించలేక ప్రజలు ఓడించారన్నారు. ఎంపీ రాములు సేవలు బీజేపీకి ఎంతో అవసరం అవుతాయని వ్యాఖ్యానించారు. పదేళ్లలో ప్రధాని మోదీ చేసిన సంక్షేమ పథకాలే.. రాష్ట్రంలో 17 లోక్ సభ స్థానాలు గెలిపిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.రోజు దేశంలో ఏదో ఒక ప్రాంతం నుంచి సమాజం కోసం పనిచేసే వారు బీజేపీలో చేరుతున్నారు. ప్రధాని నేతృత్వంలో పదేళ్లలో పేదరికానికి వ్యతిరేకంగా మోదీ యుద్ధం చేస్తున్నారు. పేదలకు ఇళ్లు, గ్యాస్, నీళ్లు, మరుగుదొడ్లు నిర్మిస్తున్నారని తరుణ్ చుగ్ వివరించారు. దేశ ఖ్యాతి, వికసిత భారత్ లక్ష్యాన్ని, పేదరిక నిర్మూలన కోసం ప్రధాని చేస్తున్న పనిని చూసి చూసి బీజేపీలో చేరుతున్నట్లు ఎంపీ రాములు స్పష్టం చేశారు. ఇక రాములు చేరికను స్వాగతించిన రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్.. తెలంగాణలో బీజేపీ తిరుగులేని శక్తిగా మారుతోందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ మునిగిపోయిన నావ.. కారు రిపేర్ అయ్యే పరిస్థితి లేదు. మార్పులో భాగంగా కాంగ్రెస్ లాభపడింది. కానీ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో కాంగ్రెస్ పరిస్థితి చూస్తున్నాం. తెలంగాణలో బీజేపీ బలపడుతోంది. చాలామంది మా పార్టీలోకి వచ్చేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. తెలంగాణలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేయాలని ప్రజలు ఆలోచిస్తున్నారని ఆయన అన్నారు. ఎంపీ రాములు బీజేపీలో చేరడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ముగిసిన అధ్యాయనమన్నారు. ఇంకా చాలా మంది బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరుతారని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం భారీగా నిధులు మంజూరు చేసి.. రాష్ట్ర అభివృద్ధికి సహకరించిందన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో పదికి పైగా ఎంపీ స్థానాలు గెలచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని.. ఇక, కాంగ్రెస్-బీజేపీ మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని లక్ష్మణ్ తెలిపారు.

2లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం

బిఆర్ఎస్ ఒక్క ఎంపి సీటు గెలవకుండా చేస్తాం
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి తీరుతామని.. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ఇందిరమ్మ రాజ్యం అన్నారు. గురువారం నాడు కొత్తగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ...ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వ దోపిడీ, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల్లో 4 హామీలను అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి హామీలో భాగంగా ఉచిత బస్సు, రూ.10 లక్షల మెడికల్ బీమా, రూ.500 గ్యాస్, రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు గత ప్రభుత్వాల వైఫల్యాలపై శ్వేతపత్రాల్లో అసెంబ్లీ సాక్షిగా గత ప్రభుత్వ అవినీతిని బహిరంగ పరిచామని అన్నారు. తాము కాళేశ్వరం వెళ్తే కేసీఆర్ దుర్భాషలాడారని.. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ప్రజలకు నిత్యం సీఎం సహా ప్రతి మంత్రి అందుబాటులో ఉంటామని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తారని.. ప్రధాని పదవి చేపడతారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

బస్తీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన నాంపల్లి నియోజకవర్గంలో పర్యటించారు. లకిడీకపూల్, ఆసిఫ్ నగర్, కుమ్మరివాడి, మెహదీపట్నం జిభాబాగ్ లో పవర్ బోర్ లను ప్రారంభించారు. హోటల్ నీలోఫర్ టీ తాగిన కేంద్రమంత్రి ,.. కుండల తయారీని పరిశీలించిన కిషన్ రెడ్డి.. లకిడీకపూల్, ఆసిఫ్ నగర్ నీలోఫర్ హోటల్ ముందు పవర్ బోర్ ను ప్రారంభించారు. అనంతరం స్థానిక నరసింహ స్వామి టెంపుల్ లో స్వామి వారిని దర్శించుకున్నారు. తర్వాత స్థానిక నాయకులతో కలిసి "హోటల్ నీలోఫర్ లో టీ" తాగారు. అనంతరం కుమ్మరివాడిలో పవర్ బోర్ ను ప్రారంభించారు. అక్కడ కుండలను తయారు చేస్తున్న స్థానిక కుమ్మరులతో మాట్లాడారు. కుండల తయారుచేసె విధానాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా వారు అప్పటికప్పుడు కుండలను తయారు చేసి కేంద్రమంత్రికి చూపించారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన మట్టి వాటర్ బాటిల్ ను కొనుగోలు చేసి ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మెహదీపట్నం జిబాగ్ బస్తీల్లో పవర్ బోర్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాతబస్తీపై గత బీఆర్?ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వివక్ష చూపిస్తున్నాయని అన్నారు . రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు.

దేశంపై వివాదాస్పద వ్యాఖ్యలు..

సింగర్ చిన్మయిపై కేసు నమోదు

హైదరాబాద్,ఫిబ్రవరి29 **(ప్రజామంటలు):**

హైదరాబాద్ లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో గాయని చిన్మయి(శ్రీపాదపై కేసు నమోదైంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ స్టూడెంట్ కుమార్ సాగర్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ కేసు నమోదైంది. దేశంపై ఆమె తప్పుడు వ్యాఖ్యలు చేశారని సదరు విద్యార్థి ఫిర్యాదులో పేర్కొన్నారు. సినీ నటి అన్నపూర్ణ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. అర్ధరాత్రి స్వతంత్రం అనగానే ఆ రోజుల్లో మహిళలు బయటకు వచ్చేవాళ్లా? అని అన్నారు. మహిళలకు స్వాతంత్ర్యం ఎందుకు కావాలని ప్రశ్నించారు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత స్త్రీలకు బయట ఏం పని ఉంటుందని నిలదీశారు. ప్రస్తుత కాలంలో ఎక్స్‌పోజింగ్ ఎక్కువైపోయిందని మండిపడ్డారు. మనల్ని ఎవరూ ఏమీ అనకూడదు మనమాత్రం ఎదుటవారిని ఏదో ఒకటి అనేందుకు సిద్ధంగా ఉంటాం అంటూ అన్నపూర్ణ విమర్శించారు. నిత్యం ఎదుటివాళ్లదే తప్పు అని మాట్లాడకూడదని.. మనవైపు తప్పులు ఉంటాయని తెలుసుకోవాలని ఆ ఇంటర్వ్యూలో ఈ సీనియర్ నటి వ్యాఖ్యానించారు.అన్నపూర్ణ వ్యాఖ్యలంపై గాయని చిన్మయి ఘాటుగా స్పందించారు. సోషల్ మీడియాలో తీవ్రస్థాయి మండిపడ్డారు. ఈ దేశంలో పుట్టడం తన కర్మ అంటూ వ్యాఖ్యానించారు. అంతటితో ఆగలేదు. భారత్ ను స్టుపిడ్ కంట్రీ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.చిన్మయి వ్యాఖ్యలపై హెచ్సీయూ స్టూడెంట్ కుమార్ సాగర్ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధ్యత కలిగిన పౌరురాలిగా చిన్మయి భారత్ ను కించపరిచే విధంగా మాట్లాడటం తగదన్నారు. సింగర్ చిన్మయిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఆమెపై గచ్చిబౌలి పీఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు చిన్మయిపై కేసు నమోదు చేశారు.

పోలీసు పాత్రలపై వివాదాస్పద వ్యాఖ్యలు

క్షమాపణలు చెప్పిన నాగబాబు



హైదరాబాద్,ఫిబ్రవరి29 **(ప్రజామంటలు):**

సినీ నటుడు నాగబాబు కామెంట్స్ ఎప్పుడూ వివాదాలు రేపుతూనే ఉంటాయి. చిరంజీవి, పవన్ కల్యాణ్ స్పందించని విషయాల్లోనూ నాగబాబు రియాక్ట్ అవుతూ ఉంటారు. మెగా ఫ్యామిలీ తరఫున తన వాయిస్ ను బలంగా వినిపిస్తూ ఉంటారు. అలాగే తన తమ్ముడు పవన్ కల్యాణ్ పెట్టిన పార్టీ జనసేనలో చేరిన తర్వాత నాగబాబు రాజకీయ విమర్శలు ఘాటుగా చేస్తున్నారు. వైసీపీపై విమర్శానాస్త్రాలు సంధిస్తుంటారు. ఇప్పుడు తన కొడుకు సినిమా ఈవెంట్ లో నాగబాబు చేసిన కామెంట్ కాంట్రవర్శీని సృష్టించాయి. ఈ నేపథ్యంలో తన తప్పును గ్రహించిన నాగబాబు వెంటనే క్షమాపణలు కూడా చెప్పేశారు. అసలేం జరిగిందంటే.. ఇటీవల ఆపరేషన్ వాలెంటైన్ మూవీ ప్రీరిలీజ్ కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమంలో నాగబాబు వివాదాస్పద కామెంట్స్ చేశారు. పోలీసు పాత్రలు ఎవరూ చేస్తే బాగుంటుందనే విషయంపై తన అభిప్రాయాన్ని చెప్పారు. ఖాకీ పాత్రలకు 6 అడుగుల 3 అంగుళాలు ఉన్న నటులు చేస్తే సూటవుతుందని స్పష్టంచేశారు. అంతవరకు బాగానే ఉంది. ఆ మాటతో నాగబాబు ఆపేస్తే వివాదం రేగిది కాదు. ఆయన అలా చేయలేదు. మరో అడుగు ముందుకేశారు. తక్కువ ఎత్తు ఉండే హీరోలను ఉద్దేశించి మాట్లాడారు. 5 అడుగుల 3 అంగుళాలు ఉండే నటులు పోలీసు పాత్రలు చేస్తే బాగుండదంటూ కాంట్రవర్శీ కామెంట్స్ చేశారు. నాగబాబు వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. చాలామంది దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు. కొందరైతే నాగబాబు తీరును తప్పుబట్టారు. మెగా ఫ్యామిలీలోని చిరంజీవి, పవన్ కల్యాణ్, రాంచరణ్ కూడా పోలీసు పాత్రలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వారంతా 6 అడుగుల 3 అంగుళాలు లేరు కదా అని ప్రశ్నించారు. తన కొడుకు వరుణ్ తేజ్ హైట్ ఎక్కువ ఉన్నంత మాత్రమా మిగతావారిని తక్కువ చేయలా అంటూ నాగబాబును నెటిజన్లు ప్రశ్నించారు. ఇలా అన్ని వైపులా నుంచి విమర్శలు రావడంతో నాగబాబు తన తప్పు తెలుసుకున్నారు. సోషల్ మీడియాలోనే క్షమాపణలు చెప్పారు. ఈ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని ఓ నోట్ రిలీజ్ చేశారు. నాగబాబు క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఓ నోట్‌ను విడుదల చేశారు. ఈ నోట్ ను ఎక్స్ లో పోస్ట్ చేశారు. తన మాటల వల్ల ఎవరైనా నొచ్చుకుంటే క్షమించాలని నాగబాబు కోరారు. ఆపరేషన్ వాలంటైన్ ప్రీరిలీజ్ వేదుకలో యాదృచ్ఛికంగా మాట్లాడానని వివరణ ఇచ్చుకున్నారు. కావాలని ఎవరినీ ఉద్దేశించి ఈ కామెంట్స్ చేయలేదని స్పష్టం చేశారు. తనను అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాంటూ నోట్ లో పేర్కొన్నారు. ఆపరేషన్ వాలంటైన్ హీరో వరుణ్ తేజ్ కూడా నాగబాబు వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకున్నారు. హైట్ గురించి తన తండ్రి నాగబాబు ఎవరినీ ఉద్దేశించి మాట్లాడలేదని క్లారిటీ ఇచ్చారు. తన ఎత్తును దృష్టిలో పెట్టుకొని చిన్న పోలిక చేశారని తెలిపారు. ఏ కథానాయకుడిని కించపరిచే ఉద్దేశం తన తండ్రికి లేదని చెప్పుకొచ్చారు. శక్తిప్రతాప్ సింగ్ హడా డైరెక్షన్ రూపొందిన మూవీ ఆపరేషన్ వాలెంటైన్. ఇందులో వరుణ్ తేజ్ హీరోగా నటించాడు. 2019 పుల్వామా దాడి నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఈ మూవీలో మానుషి చిల్లర్ హీరోయిన్ గా నటించింది. మార్చి 1న తెలుగు, హిందీ భాషల్లో ఆపరేషన్ వాలెంటైన్ రిలీజ్ అయ్యింది.

పేరుకుపోయిన ఆస్తిపన్ను బకాయిల వడ్డీపై 90శాతం రద్దు

వన్ టైమ్ స్కీమ్ యూఎల్బీలకు మినహాయింపు

హైదరాబాద్,ఫిబ్రవరి29 **(ప్రజామంటలు):**



హైదరాబాద్ లో ప్రాపర్టీ ఉన్నవారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పేరుకుపోయిన ఆస్తిపన్ను బకాయిలపై విధించే వడ్డీపై 90శాతం మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసింది. జీహెచ్ఎంసీ పరిమితుల్లోని ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తులకు అలాగే వన్ టైమ్ స్కీమ్ కింద ఇతర యూఎల్బీలకు మినహాయింపు వర్తిస్తుంది. ఈ ప్రయోజనాన్ని పొందేందుకు, పన్ను చెల్లింపుదారులు 2022-2023 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్ను బకాయిల ప్రధాన మొత్తాన్ని తప్పని సరిగ్గా క్లియర్ చేయాల్సి ఉంటుంది. అలాగే పేరుకుపోయిన బకాయిలపై వడ్డీపై 90 శాతం రాయితీపోగా మిగిలిన 10 శాతం వడ్డీని ఒకే సారి చెల్లించాలి. అయితే ఈ పథకం అమలుకు ముందు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 2023 వరకు వడ్డీ, పెనాల్టీలతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలను ఇప్పటికే సెటిల్ చేసిన పన్ను చెల్లింపుదారులకు కూడా పథకం ప్రయోజనాలు అందనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించని లేదా తిరిగి అంచనా వేసిన పన్నులపై వడ్డీని 90 శాతం మినహాయిస్తూ వన్-టైమ్ సెటిల్ మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. 1,000 చదరపు అడుగుల లోపు స్వీయ-ఆక్రమిత నాన్ ఆర్సీసీ నివాస ఆస్తుల ఎగవేసిన పన్నులో 25శాతం మాత్రమే పెనాల్టీగా చెల్లించవచ్చు. విచారణ జరిపి డిఫాల్టర్లను గుర్తించేందుకు ఐఏఎస్ అధికారులను బీబీఎంపీ రెవెన్యూ కమీషనర్లుగా నియమించారు. తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ట్రాఫిక్ చలాన్లు కూడా వసూలు చేసేందుకు రాయితీ ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. టూ వీలర్స్, త్రీవీలర్స్ పై 80 శాతం రాయితీ విధించింది. కార్లతో పాటు ఇతర వాహనాలకు 60శాతం రాయితీ, ఆర్టీసీ బస్సులపై 90శాతం రాయితీని ప్రకటించింది. దీని ప్రభుత్వానికి రూ. 100 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది.

కార్పోరేటర్ల భర్తల భూదందా

వివాదాలు సృష్టించి డబ్బులు దండుకునే యత్నం
ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు



కరీంనగర్,ఫిబ్రవరి29**(ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణంలో భూవివాదాలు సృష్టించి, అక్రమ వసూళ్లకు పాల్పడిన కేసులో పోలీసులు మరో ముగ్గురు కార్పొరేటర్ల భర్తలను అరెస్ట్ చేశారు. ఇదే కేసులో ఇద్దరు పరారీలో ఉన్నారు. బుధవారం అరెస్టయిన వారిలో 25 డివిజన్ కిసాన్ నగర్ కార్పొరేటర్ సరిత భర్త ఎడ్ల అశోక్, రెండో డివిజన్ తీగలగుట్టపల్లి కార్పొరేటర్ లావణ్య భర్త కాశెట్టి శ్రీనివాస్, 20వ డివిజన్ ఆర్టీసీ కాలనీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి భర్త తుల బాలయ్య ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం..కరీంనగర్ వివేకానందపురికి చెందిన గవర్నమెంట్ టీచర్ మామిడి రవీందర్ రెడ్డి తీగలగుట్టపల్లి శివారులోని సర్వే నెంబర్ 240/లో గోపడి సుగుణమ్మ, గోపడి రాజుకు చెందిన 2.14 ఎకరాల నుంచి 744 గజాల భూమిని 2004లో కొనుగోలు చేశాడు. ఇదే భూమి నుంచి మూల అరుణాదేవి 1.20 గుంటలు, ఎన్నం రాజిరెడ్డి 20 గుంటల భూమిని కొనుగోలు చేశారు. రవీందర్ రెడ్డి 2017లో గ్రామ పంచాయతీ నుంచి పర్మిషన్ తీసుకుని తన హద్దుల్లో ప్రహరీ, షెడ్డును నిర్మించుకున్నాడు. అరుణాదేవి తన భూమిని 26 ఎ÷-లాట్లుగా చేసి

శ్రీవిష్ణు చిత్ర టైటిల్ స్వాగ్



రొటీన్ సినిమాలకు భిన్నంగా తనకంటూ డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ హిట్లు కొట్టే టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు తన 40వ పుట్టినరోజు నేడు ఈ సందర్భంగా తన కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు శ్రీ విష్ణు ప్రస్తుతం ఓ భీమ్ బుష్ అంటూ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా లైన్‌లో ఉండగానే మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ నిర్మాతగా శ్రీ విష్ణు తన తదుపరి ప్రాజెక్ట్‌ను చేయబోతున్నాడు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాకు స్వాగ్ అనే టైటిల్‌ను అనౌన్స్ చేసినట్లు చిత్ర యూనిట్ ప్రకటించారు. ఈ సందర్భంగా టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ ను రిలీజ్ చేసి బర్త్ డే విషెస్ తెలిపారు. బోరింగ్ కథలకు టాటా చెబుతూ! సరికొత్త పంథాలో అచ్చ తెలుగు సినిమా శ్వాగణిక వంశానికి స్వాగతం అంటూ గ్లింప్స్ ను షేర్ చేశారు. ఈ సినిమా చారిత్రక నేపథ్యం ఉన్న శ్వాగణిక వంశం కథ అని మేకర్స్ అనౌన్స్ చేశారు. కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఇక ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహించబోతున్నాడు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి ఫస్ట్ కొలాబరేషన్‌లో వచ్చిన 'రాజ రాజ చోర' చిత్రం నవ్వుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మించబోయే కొత్త చిత్రం కోసం మళ్లీ వీరు కలిశారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ బ్యానర్‌లో రూపుదిద్దుకుంటోన్న ఈ ప్రొడక్షన్ నెం 32 చిత్రానికి 'స్వాగ్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ.. స్టోరీ ఆఫ్ ది టైటిల్ 'స్వాగ్' వీడియోను మేకర్స్ విడుదల చేశారు.



దృశ్యం రీమేక్‌కు హాలీవుడ్ సంస్థ అంగీకారం



మలయాళ, తెలుగు, హిందీ భాషల్లో ఘనవిజయం సాధించిన చిత్రం 'దృశ్యం' ఇప్పటికే పలు రికార్డులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం రీమేక్‌లలో మరో ఘనత సాధించింది. ఏకంగా హాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని ఇంగ్లిష్, స్పానిష్‌లలో రీమేక్ చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో హాలీవుడ్‌లో రీమేక్ కానున్న మొదటి భారతీయ చిత్రంగా 'దృశ్యం' నిలిచింది. తొలుత మలయాళంలో రూపొందిన ఈ సినిమా అదే పేరుతో తెలుగు, హిందీలో, 'దృశ్య' పేరుతో కన్నడలో, 'పాపనాశం' పేరుతో తమిళ్‌లో తెరకెక్కి సత్తా చాటింది. దానికి సీక్వెల్‌గా రూపొందిన 'దృశ్యం 2' కూడా విజయవంతమైంది. దీంతో ఈ సిరీస్ చిత్రాల కథలు కొరియన్‌లో రీమేక్ చేశారు. అక్కడ కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు హాలీవుడ్‌లో ప్రసిద్ధి చెందిన గల్ఫ్ స్ట్రీమ్ పిక్చర్స్, మరో నిర్మాణ సంస్థతో కలిసి 'దృశ్యం' కథలను హాలీవుడ్ ప్రేక్షకులకు అందించనుంది. ఇండియన్ సినిమా నిర్మాణ సంస్థ పనోరమ స్టూడియోస్ నుంచి ఈ చిత్రాల అంతర్జాతీయ రీమేక్ హక్కులను ఆ సంస్థ సొంతం చేసుకుంది. దీంతో హాలీవుడ్ 'దృశ్యం'లో నటీనటులుగా ఎవరు కనిపించనున్నారన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది. ముందుగా.. 'దృశ్యం'ని మోహన్‌లాల్, మీనా ప్రధాన పాత్రల్లో దర్శకుడు జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. తెలుగులో వెంకటేశ్ హీరోగా శ్రీప్రియ పార్ట్ 1 తెరకెక్కించగా, పార్ట్ 2ను జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. హిందీలో అజయ్ దేవ్‌గణ్, శ్రియ ప్రధాన పాత్రల్లో నటించారు. వేర్వేరు దర్శకులు వాటిని రూపొందించారు. తమిళ్ విషయానికొస్తే.. కమల్ హాసన్, గౌతమి ప్రధాన పాత్రల్లో నటించారు. త్వరలోనే మలయాళంలో 'దృశ్యం 3' రానుంది.



సిన్సియర్ పోలీసాఫీసర్ కథ.. స్పిరిట్

'యానిమల్' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. ప్రభాస్ హీరోగా ఆయన 'స్పిరిట్' తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా సందీప్ వంగా దీని గురించి మాట్లాడారు. ఓ బాలీవుడ్ సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన 'స్పిరిట్'పై స్పందించారు. 'ప్రస్తుతం నేను ప్రభాస్‌తో చేయనున్న సినిమా పనుల్లో బిజీగా ఉన్నాను. అందరూ అనుకుంటున్నట్లు ఇది హారర్ స్టోరీ కాదు. ఓ నిజాయితీ కలిగిన పోలీస్ ఆఫీసర్ కథ. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనంతరం 'యానిమల్ పార్క్'ను రూపొందిస్తా. ప్రస్తుతానికి ఈ అప్‌డేట్ మాత్రమే ఇవ్వగలను' అని చెప్పారు. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రంలో ప్రభాస్ తొలిసారి ఖాకీ దుస్తులు ధరించి, లాఠీ ఝుళిపించనున్నారు. గతంలో నిర్మాత ఈ చిత్రం గురించి మాట్లాడుతూ ఇందులో మునుపెన్నడూ చూడని ప్రభాస్‌ని చూస్తారని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఈ చిత్రంపై అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ పోలీస్ డ్రామాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. ఎనిమిది భాషల్లో ఈ చిత్రం రానుంది. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్' చిత్రంతో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో రొమాంటిక్ హారర్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నట్లు సమాచారం. దీనితో పాటు 'కల్కి 2898 ఏడీ' లో ప్రభాస్ నటిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మే 9న విడుదల కానుంది.



విశ్వంభర కోసం ప్రత్యేక సెట్


ఆటా పాటతో సందడిగా సాగుతోంది 'విశ్వంభర' చిత్రీకరణ. హైదరాబాద్ శివార్లలో తీర్చిదిద్దిన ప్రత్యేకమైన సెట్‌లో చిరంజీవితోపాటు, కొద్దిమంది తారాగణంపై ఓ పాటని తెరకెక్కిస్తున్నారు. శోభి నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర'. త్రిష కథానాయిక. యు.వి.క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇషాచావ్లా, సురభితోపాటు మరికొద్దిమంది భామలూ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫాంటసీ అడ్వంచర్ కథతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఛాయాగ్రహణం: ఛోటా కె.నాయుడు.





బజరంగీ భాయిజాన్ కథను తిరస్కరించిన రాజమౌళి

బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ నటించిన సూపర్‌హిట్ చిత్రం 'బజరంగీ భాయీజాన్' భారీ విజయాన్ని నమోదు చేసుకున్న సంతగతి తెలిసిందే. కబీర్ ఖాన్ దర్శకత్వంలో 2015లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. పాకిస్తాన్‌కు చెందిన ఓ మూగ, చెవిటి చిన్నారిని.. తన స్వదేశానికి చేర్చడానికి భారతదేశానికి చెందిన యువకుడు చేసే సాహస యాత్రే ఈ సినిమా. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజమౌళి తిరస్కరించడానికి గల కారణాన్ని సినీ రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ తెలిపారు. 'నేను బజరంగీ భాయీజాన్ స్క్రిప్ట్ మొదట రాజమౌళికే వివరించాను. స్టోరీ వింటూ అతను కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ కథను నువ్వు తెరకెక్కిస్తావా? లేదా వేరే ఎవరికైనా దీనిని ఇచ్చేయనా? అని అడిగాను. మౌళి దానిని మరొకరికి ఇవ్వమని చెప్పాడు. సినిమా విడుదలైన తర్వాత తను నా దగ్గరకి వచ్చి 'మీరు సరైన సమయంలో నన్ను అడిగివుంటే నేనే చేసేవాణ్ణి. బాహుబలి సినిమా క్లైమాక్స్ షూటింగ్ ఒత్తిడిలో ఉన్నప్పుడు వచ్చి అడిగారు. దాంతో నేను చేయలేనని చెప్పాను. అదే మీరు ఓ పది రోజులు ముందుగాని, తర్వాతగాని అడిగి ఉంటే చేస్తాననే చెప్పేవాడిని' అన్నాడు. రాజమౌళి సల్మాన్‌ఖాన్‌తో సినిమా చేస్తాడా అన్నది చెప్పలేము. కానీ మంచి స్క్రిప్ట్ ఉంటే అతను ఏం చేస్తాడో చూడటం ఓ అద్భుతమే అని విజయేంద్రప్రసాద్ వెల్లడించారు. బజరంగీ భాయీజాన్ విడుదలై తొమ్మిది సంవత్సరాలు అవుతుంది. ఇటీవల ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు.' కథ మొదటి భాగం నుంచి మరో 8 సంవత్సరాల గతంతో ముడిపడి ఉంటుంది. బజరంగీ భాయీజాన్ వంటి మంచి హిట్ ఇస్తుందని ఆశిస్తున్నాను' అన్నారు విజయేంద్రప్రసాద్.



తల్లిదండ్రులు కాబోతున్న రణ్‌వీర్-దీపిక

బాలీవుడ్‌లో బెస్ట్ కపుల్‌గా పేరున్న దీపికా-రణ్‌వీర్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు. తాము తల్లిదండ్రులు కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సెప్టెంబర్‌లో డెలివరీ డేట్ ఇచ్చినట్లు దీపిక పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. దీంతో సెలబ్రిటీలు, నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో విడుదలైన 'రామ్ లీలా' కోసం దీపిక-రణ్‌వీర్ తొలిసారి కలిసి వర్క్ చేశారు. ఈ సినిమా టైమ్‌లో దీపికతో ఆయనతో ప్రేమలో పడ్డారు. 2018, నవంబర్‌లో ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్న ఈ క్యూట్ కపుల్ తమ ప్రేమను శాశ్వతమైన అనుబంధంగా మార్చుకున్నారు. ప్రతి సందర్భంలోనూ మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా మెరిసిపోతూ.. ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమను తెలుపుతూ ఉంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దీపిక మాట్లాడుతూ.. 'రణ్‌వీర్‌కు, నాకు పిల్లలంటే చాలా ఇష్టం. పిల్లలతో మా కుటుంబాన్ని పరిపూర్ణం చేసుకోబోయే ఆ క్షణం కోసమే మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. చిన్నప్పట్నుంచి మా అమ్మానాన్నలు నన్ను ఎంతో క్రమశిక్షణతో, వినయంగా పెంచారు. రణ్‌వీర్ కూడా ఇలాంటి వాతావరణంలోనే పెరిగాడు. అందుకే మేమూ మా పిల్లల్ని సెలబ్రిటీ స్టేటస్‌తో సంబంధం లేకుండా సాధారణంగానే పెంచాలనుకుంటున్నాం. మంచి విలువల్ని నేర్పించాలనుకుంటున్నాం' అని తెలిపారు. ఇటీవల వీళ్లిద్దరూ 'కాఫీ విత్ కరణ్ సీజన్ 8'లో పాల్గొన్నారు. వాళ్ల పెళ్లికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. డిస్నీహాట్‌స్టార్ వేదికగా ప్రసారమైన ఆ ఎపిసోడ్‌లోనే తొలిసారి వీరి పెళ్లి వీడియో బయటకు వచ్చింది.



ప్రముఖ సంగీత నిర్మాత, కంపోజర్ యశ్‌రాజ్ ముఖాటే వివాహబంధంలోకి అడుగుపెట్టారు. తన స్నేహితురాలు అల్పనాను ఆయన పెళ్లాడారు. ఈ జంట తమ వివాహాన్ని రిజిస్టర్ చేసుకున్నారు.దీనికి సంబంధించిన ఫోటోలను యశ్‌రాజ్ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు నూతన దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. ప్రముఖ నటి సుప్రియా పిల్గాన్వర్, కుషా కపిల, తన్మయ్ భట్, జామీ లీవర్ ఈ జంటను అభినందించారు.కాగా.. యష్‌రాజ్ తన రసోదే మే కౌన్ థా మాషప్ తర్వాత ప్రసిద్ధి చెందాడు. అప్పటి నుంచి యష్‌రాజ్ వినోదభరితమైన సంగీతం, రీమిక్స్‌లు, వీడియోలను సృష్టిస్తూ గుర్తింపు తెచ్చుకున్నారు. అతనికి యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో పెద్ద ఎత్తున ఫాలోవర్స్ కూడా ఉన్నారు. డైలాగ్‌లను ఆకట్టుకునే ట్యూన్‌లుగా మార్చడంలో అతనిది ప్రత్యేకమైన శైలి. వినోదాత్మక కంటెంట్‌ను రూపొందిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. గత రెండేళ్లలో అజయ్ దేవగన్, షెహనాజ్ గిల్ వంటి ప్రముఖులు కూడా యష్‌రాజ్‌తో కలిసి పనిచేశారు.